Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 89
పేజీలు - 8 వెల- రూ 5 : 00

తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 13, సెప్టెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఆంధ్రప్రదేశ్‌లో 27 లక్షల దొంగ ఓట్లు..




8లో..

# 6 నెలల తర్వాతే తెలంగాణ ఎన్నికలు రావొచ్చు



- పార్లమెంటు ప్రత్యేక సమావేశాల తర్వాత స్పష్టత
- జమిలి ఉన్నా లేకపోయనా లాభంలేదు
- మూడోసారి సీఎం కేసీఆరే..
- కేసీఆర్, బీఆర్ఎస్సే తెలంగాణకు శ్రీరామరక్ష
- ప్రతిపక్షాల తాపత్రయం రెండో స్థానం కోసమే
- రేవంత్ రెడ్డి తెలంగాణ వాది కాదు..
- తెలంగాణకు పట్టిన వ్యాధి
- ప్రజలకు చాలా స్పష్టత ఉంది
- బీఆర్ఎస్‌కి మరింత సానుకూల వాతావరణం
- ప్రతిపక్షాలే అయోమయంలో ఉన్నాయి
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్12 : రాష్ట్రంలో అక్టోబరులో ఎన్నికలు జరగకపోవచ్చని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. అక్టోబరులో రాష్ట్ర ఎన్నికలకు నోటిఫికేషన్ రాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. మరో ఆరు నెలల తర్వాతే తెలంగాణ ఎన్నికలు ఉండొచ్చని వివరించారు. వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలలోనే జరగొచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. దీనిపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాల తర్వాత స్పష్టత రావచ్చని తెలిపారు. జమిలి ఉన్నా లేకపోయనా తనకేం లాభం లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత సానుకూల వాతావరణ ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 90 స్థానాకులపైగా గెలుస్తామని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రగతి భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'క్షేత్రస్థాయి నుంచి వస్తున్న ఫీడ్‌బ్యాక్ మేరకు.. కేసీఆర్ రాష్ట్రానికి ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. పది సంవత్సరాలల్లో ప్రభుత్వం అందించిన పథకాలు, సంక్షేమ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలే అద్భుతంగా వివరిస్తున్నారు. ప్రజలకు చాలా స్పష్టత ఉంది. ప్రతిపక్షాలే అయోమయంలో ఉన్నాయి. కేసీఆర్, బీఆర్ఎస్సే తెలంగాణకు శ్రీరామరక్ష' అన్నారు. 'ప్రతిపక్షల తాపత్రయం రెండవ స్థానం కోసమే. సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వకుంటే మా దగ్గరికి వస్తారని ప్రతిపక్షాలు భావించాయి. తాను నిర్మించిన నాయకత్వం, పార్టీ నాయకులపైన తనకున్న నమ్మకం మేరకే కేసీఆర్ సిట్టింగ్ స్థానాలకు సీట్లు ఇచ్చారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు. పతిపక్షాలు పెట్టిన మెడికల్ కాలేజీలు కేవలం రెండే. కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. నవోదయ పాఠశాల ఇవ్వలేదు.. ఇతర రాష్ట్రాల్లో ఉన్న అస్థిరత, నాయకత్వ లోపం తెలంగాణలో లేదు. మా ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆర్. ప్రతిపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో వారికే తెలియదు. ఢిల్లీ నుంచి వచ్చి సీల్డ్ కవర్లు, వారికి అందించే మూటలు మాత్రమే ప్రతిపక్షాల పరిస్థితి. ముఖ్యమంత్రులను మార్చడానికి మత కల్లోలాలను లేపి మరణహోమం సృష్టించి, మనుషులను చంపిన పార్టీ కాంగ్రెస్. తమ పార్టీ నాయకులపైననే చెప్పులు విసిరి పార్టీ కాంగ్రెస్. తెలుగువారి గౌరవం పీవీ నరసింహారావుపైనే చెప్పులు విసిరిన ఘనత కాంగ్రెస్‌ది. ఢిల్లీ బానిస పార్టీలు జాతీయ పార్టీలు. ఆత్మగౌరవం అధికంగా ఉన్న తెలంగాణ ప్రజలు ఈ బానిసత్వ పార్టీలను అంగీకరించరు. తెలంగాణ ప్రజలకు ఢిల్లీ బానిసలు కావాలా ? తెలంగాణ బిడ్డ కావాలా తెలుసుకోవాలన్నారు. 'కేవీపీ రామచంద్రరావు, షర్మిల, తెలంగాణ వాదులమని చెప్పుకుంటున్నారు.. తెలంగాణ ఇవాళ వారు కాంగ్రెస్‌ను గెలిపిస్తారంట ? తెలంగాణను వ్యతిరేకించిన కేవీపీ, షర్మిల కాంగ్రెస్‌ను తెలంగాణలో అధికారంలోకి తేస్తాం అంటున్నారు. ఇంతటి దుస్థితి కాంగ్రెస్ పార్టీకి పట్టింది. తెలంగాణ ఎమ్మెల్యే పదవి వదిలిపెట్టలేని కిషన్ రెడ్డి, తెలంగాణ ప్రజలపైన రైఫిల్ తీసుకువెళ్లిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం ముసుగులో వచ్చారు. తెలంగాణ వ్యతిరేకతను నరనరాన నింపుకున్న కిరణ్ కుమార్ రెడ్డి, కేవీపీ రామచందర్‌రావు, షర్మిల వంటి తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమవుతున్నారు. బహురూపుల వేషాల్లో తెలంగాణపైకి వస్తున్నారు.వీరందరితో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. పదేళ్ల సాధించిన అభివృద్ధిని, తెలంగాణ వ్యతిరేకుల చేతులు పెడదామా? ప్రజలు తెలుసుకోవాలి. పైకి కనబడేది కిషన్ రెడ్డి ఆడించేది కిరణ్ కుమార్ రెడ్డి. కనబడేది రేవంత్ రెడ్డి ఆడించేది కేవీపీ రామచంద్రరావు . తెలంగాణ ఉద్యమాన్ని కొనుగోలు చేసే ప్రయత్నం చేసి ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేసిన కేవీపీ రామచంద్రరావు.. ఈ రోజు తెలంగాణ వాదిగా చెప్పుకోవడం మా కర్మ' అంటూ కేటీఆర్ అన్నారు.

# మహిళా బిల్లుకు మోక్షం లభించేనా

- ప్రత్యేక సమావేశాల్లో బిల్లుపై చర్చించేనా
- మహిళా సభ్యులు ఉమ్మడి గళం వినిపించేనా

న్యూఢిల్లీ,సెప్టెంబర్12 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లును కూడా అమోదిస్తారన్న ప్రచారం సాగుతోంది. ఇదే జరిగితే మోడీ ప్రభుత్వానికి మహిళలు అండగా ఉంటారు. లేకుంటా వచ్చే ఎన్నికల్లో ఇక బిజెపిని నమ్మే పరిస్థితి ఉండదు. ప్రత్యేక సమావేశాల ఎజెండాలో మహిళా బిల్లు ఉందన్న ప్రచారం ఉంది. మహిళలు ఎప్పటి నుంచో తమకు రిజర్వేషన్లు కావాలని కోరుకుంటున్నారు. రాజకీయంగా పూర్తిస్థాయిలో అధికారం రావాలంటే బిల్లు రావాల్సిందే. ఇంతకాలం అన్ని పార్టీలు ఈ బిల్లును అడ్డుకున్నాయి. పదేళ్లుగా మోడీ ప్రభుత్వం కూడా దీని గురించి ఎక్కడా చర్చించలేదు. ఇటీవల ఎమ్మెల్సీ కల్వకుట్ల కవిత దీనిపై ప్రత్యేకంగా పోరాడుతున్నారు. బిల్లు కోసం అన్ని పార్టీలు చర్చించాలని లేఖలు రాసారు. సంపూర్ణ మెజార్టీ ఉన్నా మహిళా బిల్లుకు మాత్రం మోక్షం దక్కలేదు. దీనిని గట్టెక్కించడంలో కనీసం ప్రస్తావన కూడా జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిళ్లు పూర్తయ్యాయి. మరో పదినెలల్లో ఎన్నికలు సమీపిస్తున్నా ఓ మంచి కార్యం చేశామన్న భరోసా కల్పించ వలసిన అవసరం ఉంది. బిజెపి మహిళా బిల్లును తీసుకుని వచ్చిందన్న చరిత్రను చూడబోతామా లేదా అన్నది కొన్ని రోజుల్లో తేలనుంది. ఇంతకాలం మహిళా బిల్లును ఆమోదించకపోవడం బిజెపితో పాటు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్టీల ఘోర వైఫల్యంగానే చూడాలి.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 12 : విద్యుదాఘతానికి గురై ఓ రైతు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన బీబీనగర్ మండలం మదారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మాదారం గ్రామానికి చెందిన పగిడాల గోపాల్ రెడ్డి అనే రైతు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. రోజులాగే తన వ్యవసాయ పొలం వద్ద కరెంట్ మోటర్ ఆన్‌చేసే క్రమంలో ప్రమాదవాశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గోపాల్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇదిలా ఉండగా మాదారం గ్రామంలో విద్యుదాఘతానికి గురై అకాల మరణం చెందిన వారి సంఖ్య ఐదుకు చేరింది.

## ఇంటర్ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్..!

సహరాన్‌పూర్, సెప్టెంబర్12 : ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ జిల్లాలో ఇంటర్ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. గత సోమవారం మధ్యాహ్నం కాలేజ్ నుంచి తిరిగి వస్తున్న విద్యార్థినిపై ఐదుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.అనంతరం విద్యార్థినిని మార్గమధ్యంలో వదిలి నిందితులు పరారయ్యారు. రోడ్డుపై పడి ఉన్న విద్యార్థిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. విద్యార్థినిని ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనకు పాల్పడ్డ నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి వారిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. విద్యార్థిని కాలేజ్ నుంచి అయిపోయాక ఇంటికి తిరిగి వస్తుండగా.. ఆస్రా ఖేదీకి చెందిన ఇద్దరు యువకులు కలిశారు. అయితే తాము మీ గ్రామానికి వెళ్తున్నామని.. బైక్ పై డ్రాప్ చేస్తామని విద్యార్థినితో చెప్పారు. అయితే బైక్ పై కూర్చున్న విద్యార్థిని.. వెళ్లే రూట్ లో కాకుండా, వేరే రూట్ లో ఎవరూ లేని ఏకాంత ప్రదేశానికి తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ మరో ముగ్గురు యువకులు ఉన్నారు. ఆ తర్వాత ఈ ఐదుగురు యువకులు కలిసి ఒకరి తర్వాత ఒకరు విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఈ విషయాన్ని ఎవరికి చెప్పొద్దని.. చెబితే చంపేస్తామని విద్యార్థినిని యువకులు బెదిరించారు. ఆ తర్వాత మార్గమధ్యలో పడేసి వారు పారిపోగా.. అటుగా వెళ్తున్న స్థానికులు విద్యార్థిని చూసి పోలీసులకు సమాచారం అందించారు. అయితే పోలీసుల విచారణలో అమన్, అంకుర్‌లతో పాటు మరో ముగ్గురు తనపై అత్యాచారానికి పాల్పడ్డారని విద్యార్థిని తెలిపింది. విద్యార్థినిని విచారించిన పోలీసులు.. అమన్, అంకుర్, మరో ముగ్గురు యువకులను కూడా అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థిని ఫిర్యాదు మేరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సహరాన్‌పూర్ ఎస్‌ఎస్పీ డాక్టర్ విపిన్ తడా తెలిపారు. దీంతో పాటు నిందితులందరిపై సామూహిక అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. విద్యార్థినికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారు. ఐదుగురు నిందితులకు వీలైనంత త్వరగా చట్టపరమైన కఠిన శిక్షలు పడతాయని ఎస్ఎస్పీ తెలిపారు.

## సైబరాబాద్‌లో మరో గంజాయి గ్యాంగ్ అరెస్ట్

### రూ.3 కోట్లు విలువైన గంజాయి స్వాదీనం

హైదరాబాద్,సెప్టెంబర్12 : మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న రెండు గ్యాంగులను సైబరాబాద్ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. మహారాష్ట్ర, హర్యానాకు చెందిన ఈ రెండు ముఠాలు వేర్వేరుగా తరలిస్తున్న మూడు కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే 1228 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రెండు కేసుల్లో ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఒక పిస్టల్, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. పట్టుబడ్డ నిందితులపై గతంలో కూడా కేసులున్నాయని సీపీ తెలిపారు. నిందితులు ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్రకి తెలంగాణ మీదుగా గంజాయి సరఫరా చేస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో కూడా గంజాయిని పక్క రాష్ట్రం నుంచి తెలంగాణ మీదుగా వేరొక రాష్ట్రానికి గంజాయిని వివిధ వాహనాల్లో తరలించిన నిందితులను తెలంగాణ పోలీసులు పట్టుకున్నారని వివరించారు. అనంతరం మాదక ద్రవ్యాల కేసులో అదుపులోకి తీసుకున్న ఎస్సై రాజేంద్ర కేసు విషయాలు తెలిపారు. మాదక ద్రవ్యాల కేసులో ఎస్సై రాజేంద్రకి ఎవరెవరితో సంబంధాలున్నాయో.. తెలుసుకునే విధంగా దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. కానిస్టేబుళ్లపై ఈ కేసుతో సంబంధం ఉందా లేదా అనే కోణంలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే రాజేంద్రని ఈ కేసు విషయంలో సస్పండ్ చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కొత్తగా ఏర్పాటు చేసిన మోకా పోలీసులు మరోసారి హైదర్బాబాద్?లో భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుకున్నారు. హైదరాబాద్?లోని ఓ మహిళ గోవా నుంచి డ్రగ్స్ తీసుకువస్తోందన్న పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఆమె ఇచ్చిన సమాచారంతో మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్‌కి చెందిన అనురాధ(34) మత్తు పదార్థాలకు అలవాటు పడి.. తరువాత తనే స్వయంగా ఈ బిజినెస్‌లోకి దిగింది. గోవాలో డ్రగ్స్ విక్రయించే నైజీరియన్ వ్యక్తితో పరిచయం పెంచుకుంది. భాగ్యనగరంలో పలు చోట్ల టిఫిన్ షాపులునిర్వహిస్తున్న ప్రభాకర్?రెడ్డితో పరిచయం పెంచుకుని.. గోవా నుంచి తెస్తున్న మత్తు పదార్థాలను అతడికి ఇచ్చేది. అతను ఆ టిఫిన్ సెంటర్లకి వచ్చే కొంత మందితో పరిచయం పెంచుకుని విక్రయించేవాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు 10వ తేదీన డ్రగ్స్‌తో వస్తున్న ఆమెను పట్టుకున్నారు. పట్టుకున్న సరుకు విలువ రూ.14 లక్షలు ఉంటుంది.

## కెసిఆర్ కొత్త నాటకం : డికె అరుణ



నిజామాబాద్,సెప్టెంబర్ 12 : బీజేపీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్లో ఆమె మీడియాతో మాట్లాడారు. "సమైక్య దినోత్సవం పేరుతో సీఎం కేసీఆర్ కొత్త నాటకం ఆడుతున్నార న్నారు. మజ్లీస్ కోసమే సమైక్యతా నినాదంఅని అ న్నారు. తెలంగాణ ప్రత్యేక దేశం అని చెప్పిన కవి తకు ఈ ప్రాంతంపై ఎంత ప్రేమ ఉందో అర్థమ వుతోంది. జమిలి ఎన్నికలు కేవలం ఊహాగానాలే. డిసెంబర్‌లోనే ఎన్నికలు ఉంటాయనే నమ్మకం ఉంది. కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యం. అన్ని చోట్లా బలమైన అభ్యర్థులను బరిలో దింపుతాం." అని పేర్కొన్నారు.

## కొత్త భవనంలో రోజుకో కొత్త అంశం

### మారుతున్న డ్రెస్‌కోడ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్12, : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోజుకో కొత్త అంశాన్ని తెరపైకి తెస్తోంది. ఇప్పటికే జమిలి ఎన్నికలు, ఇండియా పేరు మార్పు, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే సమయంలో కేంద్రం మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా నిర్మించిన నూతన పార్లమెంట్‌లో త్వరలో సమావేశాలు నిర్వహించబోతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. కొత్త భవనంలో తొలిసారి సమావేశాలు నిర్వహిస్తున్న వేళ ఉద్యోగుల డ్రెస్ కోడ్ మార్చినట్లు తెలుస్తోంది. హౌస్ ఉద్యోగుల కోసం కొత్త యూనిఫామ్‌ను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల కొత్త వేషధారణ భారతీయ స్ఫూర్తితో ఉంటుందని పేర్కొన్నాయి. వారిచ్చిన సమాచారం మేరకు.. పార్లమెంట్ హౌస్‌లో ఉన్న మార్షల్స్ సఫారీ సూట్‌లకు బదులుగా క్రీమ్ కలర్ కుర్తాలు, పైజామా ధరిస్తారని తెలిసింది. దీంతోపాటు పీజీడీ (పార్లమెంటరీ గార్డ్ డైరెక్టరేట్) డ్రెస్‌లో కూడా మార్పు ఉంటుంది. అలాగే మహిళా ఉద్యోగులు కొత్త డిజైన్ చీరలు ధరిస్తారు. సెక్రటేరియట్ ఉద్యోగులు క్లోజ్డ్ నెక్ సూట్ స్థానంలో మెజెంటా లేదా డార్క్ పింక్ నెహ్రూ జాకెట్ ఉంటుంది. పార్లమెంట్ హౌస్‌లోని పురుష ఉద్యోగుల చొక్కాలు ముదురు గులాబీ రంగులో ఉంటాయి. వాటిపై తామర పువ్వు ఉంటుంది. ఆ చొక్కాకు అనుసంధంగా వారు ఖాకీ ప్యాంట్ ధరించనున్నారు. దీంతోపాటు ఉభయ సభల్లోని మార్షల్స్ మణిపురి తలపాగాలు ధరిస్తారు.

## ప్రజానాడి




## భయపెడుతున్న నిఫా వైరస్



కేరళ, సెప్టెంబర్12: ప్రమాదకరమైన నిఫా వైరస్ దేశంలో మరోసారి కలకలం రేపుతోంది. కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జ్వరం కారణంగా రెండు అసహజ మరణాలు సంభవించాయి. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ మరణాల కు నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ కారణమని ఆరోగ్య శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఇద్దరూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురు చిన్నారులతో సహా మొత్తం నలుగురు రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. చనిపోయిన వారిలో ఒకరి బంధువు 22 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎఅజ)లో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 4, 9 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పిల్లలు, 10 నెలల శిశువు కూడా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన ఇద్దరి నమూనాలను పూణేలోని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఆ ఫలితాలు మంగళవారం సాయంత్రానికి వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు నిఫా వైరస్ అనుమానంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శాఖ మంత్రి వీణా జార్జ్ సోమవారం ఉన్నత స్థాయి మిగతా 2లో..

## కాషాయ సర్కారుపై తీవ్ర విమర్శలు




న్యూఢిల్లీ, సెప్టెంబర్12, : కరోనా అనంతరం అన్ని దేశాలు ఖర్చులకు కళ్లెం వేస్తుంటే కాషాయ సర్కార్ జీ20 సదస్సు కోసం ఏకంగా రూ. 4100 కోట్లు ఖర్చు చేయడం విమర్శలకు తావిస్తోంది. బడ్జెట్ కేటాయింపుల కంటే నాలుగు రెట్లు అధికంగా ఈ సదస్సుపై వెచ్చించడం దుబారాను తలపిస్తోంది.దేశ రాజధాని ఢిల్లీ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 సదస్సు విజయవంతం కోసం అధికారులు, వివిధ మంత్రిత్వ శాఖల ప్రతినిధులు గత కొద్దినెలలుగా విస్తృత ఏర్పాట్లు, సన్నాహాల్లో నిమగ్నమయ్యారు. జీ20 సదస్సు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముగియడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పలు దేశాధినేతలు, ఉన్నతాధికారులు, పెద్దసంఖ్యలో ప్రతినిధులు తరలిరావడంతో ఢిల్లీని భద్రతా దళాలు, పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. జీ20 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సహా పలు దేశాధినే తలు హాజరయ్యారు. జీ20 సదస్సు నిర్వహణ కోసం భారత్ ఏకంగా రూ. 4100 కోట్లు వెచ్చించింది. జీ20 ప్రెసిడెన్సీ కోసం 2023-24 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 990 కోట్లు కేటాయించగా వ్యయం ఏకంగా నాలుగు రెట్లు పెరిగింది. ఇక గతంలో జీ20 సదస్సు నిర్వహణ కోసం పలు దేశాలు భారత కరెన్సీలో చూస్తే ఎంత ఖర్చు చేశాయో పరిశీలిస్తే ఇండోనేషియా 2022లో ఎ సదస్సు నిర్వహణ కోసం రూ 364 కోట్ల ఖర్చు చేసింది. జపాన్ (2019) రూ 2660 కోట్లు, అర్జెంటీనా (2018) రూ. 931 కోట్లు, జర్మనీ (2017) రూ. 634 కోట్లు, చైనా (2016) రూ. 1.9 లక్షల కోట్లు, ఆస్ట్రేలియా(2014) రూ. 2653 కోట్లు, రష్యా (2013) రూ. 170 కోట్లు, ఫ్రాన్స్ (2011) రూ. 712 కోట్లు, కెనడా (2010) రూ. 4351 కోట్లు వెచ్చించాయి. ఇక భారత్ జీ20 నిర్వహణ కోసం మొత్తం 12 విభాగాల్లో రూ. 4100 కోట్లు ఖర్చు చేసినట్టు ప్రభుత్వ రికార్డుల ప్రకారం వెల్లడైంది.

# మాజీ మంత్రి శ్రీనివాస్‌కు తీవ్ర అస్వస్థత



## బెయిన్‌స్ట్రోక్‌తోపాటు పక్షపాతం

హైదరాబాద్, సెప్టెంబర్ 12.: మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డీ. శ్రీనివాస్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హైదరాబాద్‌లోని ఓ దవాఖానాకు తరలించారు. ప్రస్తుతం ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గత కొంతకాలంగా ఆయన శ్వాస సంబంధిత సమస్యలతోపాటు పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. డీఎస్‌కు గతంలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతోపాటు పక్షవాతం కూడా సోకింది. ఆయన పరిస్థితి విశమంగా ఉందని, ప్రత్యేక వైద్యుల బృందం చికిత్స అందిస్తున్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. డీఎస్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1948, సెప్టెంబరు 27న డీ.శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లాలో జన్మించారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. కాంగ్రెస్‌తో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన డీఎస్.. ఆ పార్టీలో ఉన్నత పదవులను చేపట్టారు. 1989లో నిజామాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1998లో తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. 1999లో బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణను ఓడించి రెండోసారి శాసనసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉప నాయకుడిగా పనిచేశారు. 2004, 2009లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2004లో టీడీపీ అభ్యర్థి సతీష్ పవార్‌ను ఓడించి నిజామాబాద్ నుంచి మూడో అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో డీఎస్ ఓడిపోయారు. 2010లో జరిగిన ఉప ఎన్నికలల్లో, 2014లో నిజామాబాద్ రూరల్ నుంచి పోటీచేసి వరుసగా ఓడిపోయారు. దీంతో 2015, జూలై 2న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేశారు. కానీ, పదవీ కాలం ముగిసే వరకు పార్టీలో కొనసాగారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు.

# జెర్రిపై విస్తృత అధ్యయనం

హైదరాబాద్, సెప్టెంబర్ 12 : చామనచాయ రంగుతో రెండు నుంచి నాలుగు అంగుళాల పొడవుతో 16 నుంచి 190 జతల కాళ్లతో చూడగానే గగుర్పాటు కలిగించే ఆకారంతో ఉండే పాకుడు పురుగు జెర్రి. ఈ వింత జీవి గుట్టు తేల్చడంపై సీసీఎంబీ దృష్టి సారించింది. ఈ జీవి జన్యుక్రమాన్ని అంచనా వేసి, అధ్యయం చేయడం ద్వారా జీవావరణ శాస్త్రం, పరిణామ క్రమం నియమాలను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని పరిశోధకులు అంటున్నారు. తూర్పు, పశ్చిమ కనుమల్లో పర్యటిస్తున్న సీసీఎం పరిశోధకుల బృందం పలు జంతుజాతులపై అధ్యయనం చేస్తున్నది. 400 మిలియన్ ఏండ్ల పరిణామం, జీవుల శరీర ఆకృతి, ఇతర భౌతిక లక్షణాలు, వాటి ఆవాసాలపై సీసీఎం బృందం అధ్యయనం చేస్తున్నది. జాహ్నవి జోషి నేతృత్వంలోని పీహెచ్‌డీ స్కాలర్లు, పరిశోధకులు కేరళలోని పెప్పర వన్యప్రాణుల అభయారణ్యంలో అగస్త్యమలై బయోస్ఫియర్ రిజర్వ్ అడవులలో వందల కాళ్లు ఉండే ఆర్థోపోడ్స్ కోసం పరిశోధిస్తున్నారు. ల్యాబ్‌లో అభివృద్ధి చేసిన జంతు నమూనాలకు బదులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరించిన సెంటిపెడిస్ (జెర్రి), మిల్లిపెడిస్ (సహస్రపాది కీటకాలు) వంటి అకశేరుకాలపై అధ్యయనం చేస్తున్నారు. వాటి జన్యు వైవిధ్యాన్ని పరిశోధించడం ద్వారా వాటి జాతులలో అధిక జీవవైవిధ్యం ప్రాబల్యాన్ని నిర్ధారించవచ్చని సీసీఎంబీ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ క్రమంలో పశ్చిమ కనుమలలో పర్యటిస్తున్న తమ బృందం సెంటిపెడిస్‌లను సంగ్రహించి వాటిని పెట్టెల్లో నిల్వ చేసి సీసీఎంబీకి తరలించనున్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది గెలుస్తాం

## ఎన్ని కుట్రలు పన్నినా చివరకు మంచికే విజయం : పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం,సెప్టెంబర్ 12 : వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోబోతోందని, బీఆర్ఎస్ మంత్రులు చెప్పేవన్నీ నీతులట, కాంగ్రెస్ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలటని టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముదిగొండ మండలం వెంకటాపురంలో సోమవారం రాత్రి జరిగిన కాంగ్రెస్‌లో చేరికల సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు తొలుత పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఏంచేయాలో సోనియాగాంధీ 17న హైదరాబాద్‌లో జరుగనున్న సభలో ప్రకటిస్తారన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని కలుపుకొని పోతూ వచ్చే ఎన్నికల్లో మధిరలోనే కాకుండా ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరేవారిని స్వాగతిస్తామని, వారికి ఏకష్టం రాకుండా కాపాడుకుంటామన్నారు. ప్రాజెక్టుల గేట్లకు రంగులేసి, కాల్వల్లో పిచ్చిచెత్త తొలగించి అభివృద్ధి చేశామని చెబుతున్న కల్వకుంట్ల కుటుంబ సంస్కృతి ఏంటో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. గభట్టి విక్రమార్క మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పదిసీట్లను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుంటుందని బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పలువురు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తితో ఉన్నారన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం జిల్లా వరకు రాజకీయ పునరీకీకరణ జరుగుతోందన్నారు. మంత్రిగా మాటలు చెపుతున్న పువ్వాడ అజయ్ తొలుత గెలిచింది కూడా కాంగ్రెస్ నుంచేనని, ఆనాడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గెలిపించింది కూడా వైఎస్సార్ అభిమానులేనన్నారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతుకావడం ఖాయమన్నారు. అంతకుముందు ముదిగొండ నుంచి వెంకటాపురం వరకు జరిగిన ర్యాలీలో పొంగులేటి, భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంటగా కాంగ్రెస్‌లో చేరిన వారికి వారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, డాక్టర్ కోట రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ ఎంపీ మందరపు నాగేశ్వరరావు, కందిమళ్ల వీరబాబు, పసుపులేటి దేవేంద్రం, దేవరపల్లి అనంత్‌రెడ్డి, రాఘవరెడ్డి, వాకదాని కన్నయ్య, జూలకంటి సంజీవరెడ్డి, బిచ్చాల బిక్షం, మండల మహిళా అధ్యక్షురాలు గుడిపూడి ఝాన్సీ పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమాలు దేశానికే ఆదర్శం : మంత్రి మహేందర్‌రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్12 : తెలంగాణలో కొత్తగా అమలవుతున్న ఆరోగ్య మహిళ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. ఆడబిడ్డల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూ.. మహిళా ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేస్తున్నారని సమాచార పౌర సంబంధా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని పూడూరు మండలం చెన్‌గొముల్‌లో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇప్పటి వరకు 372 మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో దోమ, యాలాల్, రామయ్యగూడ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. నేడు కొత్తగా బంటారం, మోమిన్‌పేట, ధారూర్, కోటపల్లి, చెన్గోములో ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచిత పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు. అలాగే ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవించిన మహిళకు 4 విడతలుగా..మగ శిశువుకు 12 వేలు, ఆడ శిశువుకు రూ.13 వేలు. రూ.2800 విలువైన కేసీఆర్ కిట్‌లో 16 రకాల వస్తువులు తల్లి, బిడ్డ సంరక్షణ కోసం అందజేస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కేసిఆర్ కిట్లు ఇప్పటి వరకు 43,320 మంది బాలింతలకు అందించామని వివరాలను వెల్లడించారు.

# అంతిమంగా గెలిచేది సత్యమే

## తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

అమరావతి,సెప్టెంబర్12: రాజమహేంద్రవరం: సత్యాన్ని చంపేసి.. ధర్మాన్ని చెరపట్టామని వైకాపా కాలకేయులు సంబరాలు చేసుకుంటున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అంతిమంగా గెలిచేది సత్యమేనన్నారు. మనం కాపాడిన ధర్మమే మనల్ని కాపాడుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రగతి ప్రదాత చంద్రబాబు అక్రమ అరెస్టుని నిరసిస్తూ చేపట్టిన సామూహిక నిరాహారదీక్షలపై సైకో జగన్ సర్కారు విరుచుకుపడిందని మండిపడ్డారు. శ్రీకాళహస్తిలో శాంతియుతంగా దీక్ష చేపట్టిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం నియంతృత్వమని దుయ్యబట్టారు.కుప్పం,గుడిపల్లిలోనూ తెదేపా కేడర్‌పై తప్పుడు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. తెదేపా అధినేత చంద్రబాబుకి సంఘీభావం ప్రకటిస్తున్నవారిపై సైకో జగన్ సర్కార్ అప్రకటిత యుద్ధం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో చంద్రబాబును కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. కోపతాపాలు వద్దు సంయమనం పాటించండి.. తెలుగుదేశం పార్టీ మీ వెనుక ఉందని శ్రేణులకు భరోసా ఇచ్చారు.

# చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్ తిరస్కరించిన ఏసీబీ కోర్టు



అమరావతి,సెప్టెంబర్12 :

చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. సోమవారం నుంచి మొదలైన విచారణ.. ఈ రోజు ముగిశాయి. కోర్టులో ఇరుపక్షాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు.. పిటిషన్?ను తిరస్కరించింది. చంద్రబాబు హౌస్ అరెస్టు పిటిషన్‌పై సోమవారం ఉదయం నుంచి సుదీర్ఘంగా విచారణ కొనసాగింది. చంద్రబాబు హౌస్ అరెస్టు పిటిషన్‌పై కోర్టు నిర్ణయం తీసుకోనున్న వేళ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏసీబీ కోర్టులో ఇరుపక్షాల న్యాయవాదులు సోమవారం సుదీర్ఘ వాదనలు వినిపించారు. మ్నెదట జైలులో చంద్రబాబు భద్రతపై అనుమానాలున్నాయని ఆయన తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. గతంలో సుప్రీంకోర్టు తీర్పు కాపీలను ఏసీబీ కోర్టుకు సమర్పించి హౌస్ అరెస్టు అనుతించాలని, న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టును కోరారు. సీఐడీ తరఫున ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో సోమవారం సుదీర్ఘ వాదనలు పూర్తయ్యాయి. జైల్లో చంద్రబాబుకు భద్రత కల్పించే అంశం పైనే అనుమానాలు ఉన్నాయని చంద్రబాబు తరఫు న్యాయవాది లూథ్రా కోర్టుకు తెలిపారు. కరడు గట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేరస్థులు అదే జైల్లో నే ఉన్నారని లూథ్రా పేర్కొన్నారు. సెక్యూరిటీ థ్రెట్ ను అనుసరించే ఎన్ఎస్జి లాంటి భద్రత కల్పించారని చంద్రబాబు తరపు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీ కి సంబధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని సుప్రీం కోర్టు న్యాయవాది లుథ్రా కోర్టుకు విన్నవించారు. గౌతం నవర్కర్ కేసులో హౌజ్ రిమాండ్ కు సుప్రీం కోర్టు అనుమతించిందనీ పేర్కొన్నారు. ఏఏజీ సుధాకర్‌రెడ్డి: సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబుకు ఇంట్లో కంటే జైల్లోనే భద్రత ఉంటుందని కోర్టుకు తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందన్న ఆయన.. జైలులో చంద్రబాబుకు పూర్తిస్థాయి భద్రత కల్పించినట్లు తెలిపారు. జైలు లోపలా, బయటా పోలీసుల భద్రత ఉందన్నారు. పోలీసులు 24 గంటలూ డ్యూటీలో ఉన్నారని.. అవసరమైతే వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు సుధాకర్?రెడ్డి తెలిపారు. చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో ఆయనను 5 రోజుల కస్టడీ కోరుతూ... విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు వేసింది.

సీఐడీ వేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. అయితే చంద్రబాబు తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలుకు సమయం కోరిన నేపథ్యంలో కోర్టు వాదనలను వాయిదా వేసింది.

# నిరంకుశ విధానాలు ఎల్లకాలం సాగవు

## ప్రజల ఆందోళనను కప్పిపుచ్చలేరు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

అమరావతి,సెప్టెంబర్12 : అధికారంలో ఉండే పార్టీలు నిరంకుశ విధానాలను అనుసరిస్తే అవే భవిష్యత్‌లో అవే ఉరితాళ్లుగా మెడకు చుట్టుకుంటాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని కప్పి పుచ్చుకునే ప్రయత్నాలు సాగవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జగన్ సర్కార్ విఫలమయ్యిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అరెస్టు చేసిన తీరు కూడా సరిగా లేదని అన్నారు. తెల్లవారుజామున అరెస్టు చేయించడం, గంటల తరబడి ప్రయాణం, విచారణ పేరుతో కూర్చోబెట్టడం చూస్తుంటే అవినీతిపై నిష్పక్షపాత విచారణ కంటే వేధించాలనే ఆలోచన పాలకుల్లో కనిపిస్తోందని అన్నారు. ఈ పద్ధతులను, అప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించిన ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ఎప్పుడైనా ప్రతిపక్షంలోకి వస్తామన్న స్పృహతో ప్రజాస్వామ్యయుతంగా ఆ పార్టీలు వ్యవహరించాలని ఆయన అన్నారు. పాలకులు ప్రజాస్వామ్యాన్ని కాపాడితే అది రక్షణ అవుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని హరించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో పౌర హక్కులు లేకుండా పోతున్నాయని, చిన్న చిన్న కార్యక్రమాలు ఊరేగింపులు, ప్రదర్శనలతో సహా దేన్నీ అనుమతించడం లేదని అన్నారు. గృహ నిర్బంధాల పేరుతో వేధింపులకు దిగుతున్నారని చెప్పారు. గతంలోనూ టీచర్లు, స్కీము వర్కర్లు, కార్మికులనూ గృహ నిర్బంధానికి గురిచేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. బంద్‌లు ప్రదర్శనలు, నిరసనలకు అవకాశం లేదనడం సరికాదని అన్నారు. గతంలో వైఎస్ఆర్ కూడా ఆందోళనలు చేశారని, ఆయన కూడా కేసులు ఎదుర్కొన్నారనే విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలన్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం : ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, సెప్టెంబర్12 : వైద్య, ఆరోగ్య రంగంలో దేశానికి తెలంగాణ దిక్సూచిలా మారిందని, ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నట్లు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం లక్ష్మణచాంద మండల కేంద్రంలో ఆరోగ్య మహిళ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించడంతోపాటు, డాక్టర్ కావాలనుకునే విద్యార్థుల కలను సాకారం చేసేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా దవాఖానాల్లో తీవ్రంగా వైద్యులు, సిబ్బంది కొరత ఉండేదని, కనీస వసతులు, మందులు కూడా అందుబాటులో ఉండేవి కావని, అనేకచోట్ల నర్సులు, కాంపౌండర్లే వైద్యం అందించిన దుస్థితి ఉండేదన్నారు. కానీ, తొమ్మిదేండ్లలో ప్రభుత్వ దవాఖానల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలు, మానవీయ పథకాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయన్నారు. ప్రతి మంగళవారం మహిళలకు ఈ కేంద్రాల్లో 8 రకాల ఉచిత పరీక్షలు చేసి వైద్యం అందిస్తారని వెల్లడించారు. ఇక్కడ పరిష్కారంకాని సమస్యలను జిల్లా కేంద్రంలోని ప్రధాన దవాఖానలకు రెఫర్ చేస్తారని, అక్కడ మహిళల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్, ప్రత్యేక వార్డు ఉంటుందని వివరించారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలు వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉన్న మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు హరితహార కార్యక్రమంలో భాగంగా దవాఖాన ప్రాంగణంలో మంత్రి మొక్కలు నాటారు.

# మహిళా బిల్లుకు.. మోక్షం లభించేనా

(మొదటిపేజీ తరువాయి)

భాగస్వామ్యం కల్పించకుండా వారిని అణగదొక్కే కుట్రల్లో బిజెపి కూడా ముందే ఉంది. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. ఇలా వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారు అవుతున్నారు. మహిళా బిల్లును గట్టెక్కించాలని కవిత ఈ మధ్య కాలంలో చురుకుగా పని చేస్తున్నారు. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. చట్టసభల్లో మూడోవంతు రిజర్వేషన్లు ఎవరి దయాధర్మంగానో కాకుండా హుక్కుగా, సగౌరవంగా లభించాల్సి ఉంది. మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్య పడుతుంది. ఏకాభిప్రాయ సాధన, ఉపకోటా పేరిట ఇంతకాలం రాజకీయం చేస్తూ వచ్చారు. మహిళాబిల్లు కు లోక్‌సభలో మద్దతు పలికే పార్టీల్ని కూడగట్టే యత్నాలను చేయాలి. మహిళల హక్కుల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోకుండా చూడాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికారపక్షమే కాదు

ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ఏకపక్ష ధోరణితో మహిళలను విభజించి పాలించే తీరు పక్కన పెట్టకుంటే అది ఎంత మాత్రం సాధికారత సాధనకు ఉపయోగపడదు. మహిళా సాధికారత సంగతేమో వారి కనీస హక్కులు మృగ్యమయ్యాయి. స్త్రీలు, విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోయింది. మహిళలపై దాడులను యథేచ్ఛగా కొనసాగిస్తూ, వారి హక్కులను కాలరాస్తూ, మహిళా సాధికారత సాధిస్తామనడం సరికాదు. భారతీయ సమాజం విలువలు కాపాడేలా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారికి రాజకీయంగా హక్కుల కల్పనకు పోరాడాలి. భ్రూణ హత్యల కారణంగా దేశంలో క్షీణిస్తున్న అమ్మాయిల నిష్పత్తి ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఏటా జరుపు కుంటున్నా, మహిళలకు సమానహక్కులు, వారికి ప్రాతినిధ్యం వంటి విషయాల్లో ఇంకా మనం వెనకబడే ఉన్నాం. మహిళా బిల్లుతో రాజకీయాల్లో రాణిస్తే భారత సమాజం తీరు కూడా మారుతుందనడంలో సందేహం లేదు.


# ఆంధ్రప్రదేశ్‌లో 27 లక్షల దొంగ ఓట్లు..

## ఎంపీ రఘురామ లేఖపై స్పందించిన ఈసీ

అమరావతి,సెప్టెంబర్12 : ఆంధ్రప్రదేశ్‌లో దొంగ ఓట్ల వివరాలను ఎన్నికల సంఘం వెల్లడించింది. ఏకంగా 27 లక్షల దొంగ ఓట్లు ఉన్నట్లు ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘానికి ఎంపీ రఘురామ కృష్ణం రాజు రాసిన లేఖ మేరకు ఆంధ్రప్రదేశ్?లో ఓటర్ల సంఖ్యపై ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకారి సమాధానం ఇచ్చారు. గుర్తు తెలియని డోర్ నెంబర్లు, జీరో నెంబర్లపైనా 2 లక్షల 51 వేల 767 మంది ఓటర్లు నమోదు అయి ఉన్నట్టు ఆ లేఖలో తేల్చారు. అదే విధంగా ఒకే డోర్ నెంబర్‌లో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇళ్లు సంఖ్య లక్షా 57 వేల 939 గా ఉన్నట్లు ఎన్నికల సంఘం తేల్చింది. అదే సమయంలో ఒకే డోర్ నెంబర్ ఉన్న ఇళ్లలో 24 లక్షల 61వేల 676 మంది ఓటర్లు ఉంటున్నట్టుగా తేలిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పేర్కొన్నారు. మొత్తంగా ఏపీలో 27 లక్షల 13 వేల పైచిలుకు ఓట్లకు సంబంధించిన తనిఖీ జరుగుతున్నట్టు సీఈఓ ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. ఒకే డోర్ నెంబర్, జీరో డోర్ నెంబర్ సహా ఒకే ఇంటి నెంబరు పై 10 మంది ఓటర్లు కలిగిన కేసుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని స్పష్టం చేశారు. దొంగఓట్ల రివేతకు చర్యలు చేపట్టామని లేఖలో ఈసీ తెలిపింది. బీఎల్ఓలు వెరిఫికేషన్ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే నకిలీ, జీరో డోర్ నెంబర్‌కు సంబంధించిన ఓటర్ జాబితాల తనిఖీ ప్రక్రియలో ఇప్పటి వరకూ 61 వేల 374 ఓట్లను సరిచేశామని పేర్కొన్నారు. ఇంకా లక్షా 90 వేల 393 ఓట్లు సరిదిద్దాల్సినవి ఉన్నాయని తెలియజేశారు. అలాగే సింగిల్ డోర్ నెంబరుపై 10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న లక్షా 57 వేల గృహాలకు గానూ 21 వేల 347 గృహాల తనిఖీ పూర్తి అయ్యిందని సీఈఓ స్పష్టం చేశారు. మిగతా లక్షా 36 వేల 592 ఇళ్లలో తనిఖీలు చేయాలని చెప్పింది. ఆయా ఓటర్ల జాబితాను సరిచేస్తామని తెలిపారు. ఈ మేరకు వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపినట్లు సీఈవో నుంచి వివరాలు వెల్లడించారు. అయితే రాష్ట్రంలో దొంగ ఓట్లు ఉన్నాయని ఎప్పటి నుంచో ప్రతిపక్ష పార్టీలు చెబుతున్నాయి. దీనిపై డీపీ అధినేత చంద్రబాబు దిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అదే విధంగా టీడీపీ నేత పయ్యావుల కేశవ్ సైతం గత ఏడాది ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చర్యలకు ఉపక్రమించిన ఎన్నికల సంఘం.. అవకతవకలపై దృష్టి సారించింది. పలువురు అధికారులపై వేటు వేసింది.

# భయపెడుతున్న నిఫా వైరస్

(మొదటిపేజీ తరువాయి)



సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. కాగా దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4 నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

# స్కాం జరిగిందని ఒప్పుకుంటున్నారు

## తమ పాత్ర లేదని మాత్రమే చెప్తున్నారు


## అవినీతి జరగలేదని టీడీపీ నాయకులు చెప్పటం లేదు

## రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ నిలదీత

అమరావతి,సెప్టెంబర్12 : స్కిల్ డెవలప్మెంట్ స్కీములో అవినీతి జరగలేదని టీడీపీ నాయకులు చెప్పటం లేదు అని రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ అన్నారు. తమ పాత్ర లేదని మాత్రమే చెప్తున్నారు.. స్కాం జరిగిందని మాత్రం ఒప్పుకుంటున్నారు.. ఆంధ్ర ప్రదేశ్ లో అత్యంత సెక్యూరిటీ ఉన్న జైలు రాజమండ్రి సెంట్రల్ జైలు మాత్రమే.. వీవీఐపీ కంటే అత్యంత భద్రత చంద్రబాబుకు కల్పించామని జైలు సూపరింటెండెంట్ ఇప్పటికే నివేదిక ఇచ్చారు అని రాజమండ్రి ఎంపీ చెప్పారు. చంద్రబాబుకు హౌస్ కస్టడి దేనికి.. బయటకు వచ్చేందుకే ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆయన తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్-4 ప్రకారం సిమెన్స్ సంస్థ 90శాతం ఉచిత ఎయిడ్ గా నిధులు ఇవ్వాలి అని ఎంపీ మార్గాని భరత్ తెలిపారు. సెక్షన్ 164 సీఆర్పీసీ కింద పీవీ రమేష్ కన్ఫెషన్ ఇచ్చారు.. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారని ఆరోపించడం సరికాదు అని ఎంపీ అన్నారు. ప్రభుత్వం చంద్రబాబుకు కావలసిన ప్రతి సౌకర్యం కల్పించింది. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో జీఎస్టి ఇచ్చిన నోటీసుల వల్ల బయటపడింది.. స్కిల్ డెవలప్మెంట్ స్కాం మాత్రమే కాదు.. పోలవరం అమరావతి భూము లు స్కాంలు కూడా ఉన్నాయన్నారు. పవన్ కళ్యాణ్ కు చీకటి ఒప్పందం చంద్రబాబుతో ఉంది అది ప్యాకేజీ ఒప్పందం అంటూఎంపీభరత్‌ఆరోపించారు.బంధు పేరు చెప్పి షాపుల నిర్వా హకులను మూసేయమని బతిమిలాడుకున్నారు.. చంద్రబాబు అరెస్ట్ సహేతుకం కాబట్టే ప్రజలు అంగీకరించారు.. చంద్రబాబును తలదన్నే వ్యక్తి మరొకరు వచ్చారని జగన్ ను చూసి జనం హర్షిస్తున్నారని ఆయన తెలిపారు. 371 కోట్ల గురించే మాట్లాడుతున్నారు.. మరి రూ. 3000 కోట్ల పరిస్థితి ఏంటి..ఈస్కామ్ లో మరో పాత్రధారి వికాస్ కన్వాల్కర్ ఎక్కడ.. అచ్చెన్నా యుడు ఫ్రస్టేషన్ చూస్తేనే వాళ్ళు తప్పు చేసారనీ అర్థం అయిపోతుంది అని ఎంపీ భరత్ అన్నారు.

# కోరుట్ల మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడాకారుల ఎంపిక

## కోరుట్ల ఎంఈవో గంగుల నరేషం



కోరుట్ల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): కోరుట్ల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న అండర్ 14 మరియు అండర్ 17 క్రీడాకారుల ఎంపిక ఈనెల 14 ,15 ,16వ తేదీలలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించబడు తుందని కోరుట్ల ఎంఈవో గంగుల నరేషం ఒక ప్రకటనలో తెలిపారు. 14-09-23 (గురువారం) అండర్ 14 మరియు అండర్ 17 బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్ సెలక్షన్స్15-09-23 (శుక్రవారం) అండర్ 14, అండర్ 17 బాలుర కబడ్డీ, కోకో, వాలీబాల్ సెలక్షన్స్16-09-23(శనివారం) అథ్లెటిక్స్ (100మీ., 200 మీ., 400 మీ., 800 మీ.,,1500 మీ., షార్ట్ పుట్, లాంగ్ జంప్ హై జంప్, డిస్కస్) లకు ఎంపిక నిర్వహించబడుతాయి. ఇందులో పాల్గొనే విద్యార్థులు 14 ఏళ్ల లోపు వారు: 01-01-2010 తరువాత జన్మించి ఉండాలి. 17 ఏళ్ల లోపు వారు: 01-01-2007 తరువాత జన్మించి ఉండాలని, పైన ఇచ్చిన తేదీలలో జూనియర్ కళాశాల కోరుట్ల గ్రౌండ్ లో ఉదయం 9-00 గంటల వరకు హాజరు కావాలని కోరారు. వివరాలకు:పి.గంగాధర్‌పిఈటిగ(సెల్‌నం : 9949347 048) జడ్పిహెచ్ ఎస్ మాదాపూర్ (సెక్రటరీ ఎస్‌జిఎఫ్ కోరుట్ల మండలం) సంప్రదించాలని, ప్రతి టీమ్ గేమ్ కు నలుగురు విద్యా ర్థులను, మరియు ప్రతి ఈవెంట్ కు ఇద్దరు క్రీడాకారులను మాత్రమే పంపాలని తప్పనిసరిగా బోనాఫైడ్ (స్టడీ) సర్టిఫికెట్ వెంట తీసుకొని రావాలని తెలిపారు.

# అంగన్వాడీ టీచర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి

## పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ల తాహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్షలో బిజెపి నాయకులు పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. ఆన్లైన్ ప్రాసెస్ తో అంగన్వాడి టీచర్లను ఇబ్బందిపెడుతూ, ఒక గ్రామం నుండి మరో గ్రామానికి పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టీచర్లకు 10 లక్షల హెల్త్ కార్డును కేటాయించాలని, ఒక్కొక్కరికి 20 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి ఉప్పుల కుమారస్వామి, బొల్లంపెల్లి శ్యామ్, బండారి కర్ణాకర్, మోలుగు సంపత్, పత్తిపెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన శ్రీ హనుమాన్ మున్నూరు కాపు కార్యవర్గం



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): పట్టణ హనుమాన్ వాడకి చెందిన శ్రీ హనుమాన్ మున్నూరు కాపు సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.వారు మాట్లాడుతూ సంఘం భవనానికి గతంలో 3 లక్షలు మంజూరు చేశారని,అదనపు పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూతురు రాజేష్, సమిండ్ల శ్రీనివాస్, అధ్యక్షులు అయ్యోరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి బూసి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కూతురు శేకర్, జున్ను రమేష్, కోశాధికారి మధుకర్, సంయుక్త కార్యదర్శి రాజేందర్, తిరుమలయ్య, వంశీ బాబు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా మంజూరైన పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, పాల్గొన్న జెడ్పీటీసీలు అశ్విని, ప్రశాంతి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది

# కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ లోకి చేరికలు



## సంక్షేమం రెండూ బిఆర్ఎస్ తోనే సాధ్యం

## అన్ని వర్గాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

జగిత్యాల రూరల్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): అభివృద్ధి సంక్షేమం రెండు బిఆర్ఎస్ తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన ఘనత కేసిఆర్ ది అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన 30 మంది నాయకులు సర్పంచ్ అంకం మమత సతీష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. పాల్గొన్న లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్తూరు తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు జలంధర్, నాయకులు మహేష్, రాజ్ కుమార్, జగదీష్, వినోద్, ప్రశాంత్, ప్రసాద్, మాజీ సర్పంచ్ నరసయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా సుల్తాన్ గోవిందరెడ్డి

జనగామ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జనగామ నియోజకవర్గ కార్యాలయంలో కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి సూచన మేరకు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి జనగామ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా సుల్తాన్ గోవింద్ రెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ. నమ్మకంతో పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా నియమించిన టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య లక్ష్మయ్య, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, జనగామ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు నారాయణరెడ్డి, పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింతకింది మల్లేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీద్, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌద మహేష్, రఘు ఠాకూర్, కొండ శ్రీను, అజామ్, ఫయాజ్ పులిగిల్ల శివ విజయ్ పాల్గొన్నారు.



వికలాంగుల రాజకీయ రిజర్వేషన్ ఐక్య పోరాటం ఆధ్వర్యంలో జనగామ నుండి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వరకు వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరుతూ వాహనాలతో ఈనెల 22న ర్యాలీకి సంబంధించిన కరపత్రం ఆవిష్కరించిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. పాల్గొన్న వికలాంగుల నాయకులు వడిగం ఆంజనేయులు, పంతులు ప్రభాకర్ రావు, మేకల సమ్మయ్య, బిర్రు నగేష్, మట్టి కిషన్, గణిపాక రజిత, సింగిరెడ్డి స్వరూప, కాటిక నరసయ్య, గణిపాక కుమార్.

# గుమ్మ గుమ్మ గుమ్మడిల్ల జానపద గీతానికి యూట్యూబ్ లో అపూర్వ ఆదరణ



జనగామ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జెఎస్ కె ట్యూన్స్ ఇటీవల నిర్మించిన "గుమ్మ గుమ్మ గుమ్మ డిల్ల" అనే సరికొత్త జానపద గీతం యూట్యూబ్ లో మూడు లక్షల వ్యూస్ తో అపూర్వమైన ఆదరణతో శరవేగంగా దూసుకుపోవడం అభినందనీయమని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ ప్రితి దయాళ్ అన్నారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ ఆధ్వర్యంలో జె ఎస్ కె ట్యూన్ టీం కి ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జనగామ జిల్లా కళలకు పెట్టింది పేరని అన్నారు. సమకాలీన సమస్యలపై జానపదాన్ని జోడించి పాటగా మలిచి వీడియో చిత్రీకరించిన తీరు పేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడం హర్షదాయకమని అన్నారు. పాట సమర్పకులు చిలుమోజు సాయి కిరణ్ మాట్లాడుతూ సెప్టెంబరు1వ యూట్యూబ్ రిలీజ్ చేసిన ఈ గీతాన్ని తక్కువ సమయంలో ప్రేక్షకులు ఎక్కువ మంది అందించడంతో నూతనోత్సహం కలుగుతుందని అన్నారు. తొలి ప్రయత్నంగా చేసిన ఈ జానపద గీతానికి సహకరించిన సాంకేతిక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, డిగ్రీ ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎన్.చారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, సాంకేతికవర్గం పన్నీరు విజయం, బబ్బా జాన్, భూమిక రెడ్డి, గౌరగల్ల నర్సింగరావు, నేనావత్ దశరథ నాయక్, సాయి, బన్ని పాల్గొన్నారు.

# పిజిటి సివిక్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం



గొల్లపల్లి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): గొల్లపల్లి మోడల్ స్కూల్లో పిజిటి సివిక్స్ ఉపాధ్యాయ ఖాళీ పోస్ట్ కోసం తాత్కాలిక పద్ధతిన నియామకం చేసుకునే నిమిత్తం అర్హత మరియు ఆసక్తిగల ఉపాధ్యాయ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుంది. ఈ పోస్ట్ కోసం కావలసిన అర్హతలు ఎంఏ, పొలిటికల్ సైన్స్, బి.ఎడ్ పూర్తి చేసి ఉండాలి. ఈ పోస్ట్ కోసం ఎంపిక ప్రక్రియ అనగా డెమో క్లాసు తేదీ 15 -9-2023 శుక్రవారం మోడల్ స్కూల్లో నిర్వహించబడును. కావున ఆసక్తిగల ఉపాధ్యాయ అభ్యర్థులు నేరుగా తమ తమ అర్హతల జిరాక్స్ కాపీలను తీసుకొని తేదీ 15-9-2023 రోజున జరిగే డెమో క్లాసుకి హాజరు కావలసిందిగా కోరడమైనది. ఈ పోస్ట్ కోసం ఎంపికైన అభ్యర్థి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధించవలసి ఉంటుంది అని ప్రిన్సిపల్ ఈరవేని రాజ్ కుమార్ తెలిపారు



బుధవారం జగిత్యాల నియోజకవర్గ ముఖ్య కార్య కర్తల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా జగిత్యాలకు రానున్న ఎమ్మెల్సీ కవిత. జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి ఏర్పాట్లనుపరిశీలించినఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

# అంగన్వాడీ, ఆయాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి



## కౌన్సిలర్ జయశ్రీ డిమాండ్

జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు వాళ్ళ హక్కుల కోసం దర్నా చేపట్టారని వారికి న్యాయం చేయాలని కౌన్సిలర్ జయశ్రీ డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం పేరుతో రెగ్యులరైజ్ చేయాలని, అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే ఆహారం మార్చి ఇంటికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి పనికి వారిని వాడుకుంటున్నా ప్రభుత్వం ఈ రోజు వాళ్ళు దర్నా చేస్తున్న సందర్భంగా బియల్వో డ్యూటీకి రాకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారుల బెదిరింపులు, ఈ రోజు అంగన్ వాడీ సెంటర్ల తాళాలు పగులకొట్టి ఆర్‌పి లకు అప్ప చెప్పి సెంటర్లలలో వాళ్ళను కూర్చో బెట్టడం ఎంత వరకు మంచిది కాదని జయశ్రీ అన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంటు సర్వే లు, కొంత మంది బీల్వో డ్యూటీ చేయడం మరియు వారికి సంబంధించిన స్వయం సహాయక సంఘాల బాధ్యతలను చూడాలి. ఇవన్నీ ఒక్కరికీ సాధ్యమయే పని కాదని, ప్రభుత్వం వెంటనే అంగన్ వాడీ ల సమస్యల పైన చర్చలు జరిపి వాళ్ళ డిమాండ్ లను తీర్చాలని కోరారు.

# కాంట్రాక్టు ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేయాలి

## ముఖ్యమంత్రి కి బిఎస్‌పి జిల్లా అధ్యక్షుని డిమాండ్



కోరుట్లసెప్టెంబర్12 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఏఎన్ఎంలు :సర్వ శిక్షణ అభియాన్ మరియు ఎన్ హెచ్ ఎం మరియు కాంట్రాక్టు లెక్చరర్లు ఉపాధ్యాయులను మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కి జిల్లా అధ్యక్షులు లింబాద్రి డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్టు ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పి ఇప్పటిదాకా చేయకపోవడం విచారకరమని తెలిపారు ముఖ్యమంత్రి మీరు ఆలోచించి కాంట్రాక్టు ఉద్యోగస్తులను మీ బిడ్డ లాగా కొడుకు లాగా చూసుకొని వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు లేనియెడల భీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. పత్రికా సమావేశంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్, మండలాధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండల నాయకులు ఉడత నవీన్, ఆరేళ్ల నరసయ్య, పట్టణ యూత్ నాయకులు కళ్ళే రాజేష్, గోడ మీది బాలకృష్ణ, నల్ల అచ్యుత్, సిద్దే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోను మనేసర్ అరెస్టు

చండీఘడ్,సెప్టెంబర్12 : గోసంరక్షకుడు మోను మనేసర్‌ను హరియాణ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. మనేసర్‌ను హరియాణ పోలీసులు రాజస్థాన్ పోలీసులకు అప్పగించనున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు ముస్లింల హత్య కేసులో బజరంగ్‌దళ్ సభ్యుడైన మోను మనేసర్‌పై ఫిబ్రవరిలో కేసు నమోదైంది. మోను మనేసర్ అలియాస్ మోహిత్ యాదవ్ బజరంగ్‌దళ్‌లో చురుకైన కార్యకర్త కాగా గోరక్షకుడుగా ఆయన చెప్పుకుంటారు. గురుగ్రాం సమీపంలోని మనేసర్ మోహిత్ యాదవ్ స్వస్థలం. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ జిల్లా ఘట్‌మీక గ్రామానికి చెందిన నాసిర్, జునైద్ అనే వ్యక్తులను ఫిబ్రవరి 15న గోరక్షకులు కిడ్నాప్ చేశారు. నాసిర్, జునైద్ మృతదేహాలు హర్యానాలోని భివానీలో మరుసటి రోజు దగ్ధమైన కారులో లభించాయి. ఈ కేసులో చార్జిషీట్ నమోదు చేసిన రాజస్థాన్ పోలీసులు మోను మనేసర్‌ను నిందితుడిగా చేర్చారు.

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

వరంగల్, సెప్టెంబర్ 12 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం పెరకవేడు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

# గణేష ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్



కోరుట్ల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): ఈ నెల 18నుండి ప్రారంభమవుతున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని గణేష్ ఉత్సవ కమీటీ మరియు ఉత్సవ నిర్వాహకులతో కోరుట్ల సీఐ, ఎస్సై ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ లు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ మండప ఉత్సవ కమీటీ వారితో సమావేశమై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై లు మాట్లాడుతూ.... కోరుట్ల పట్టణం అంటేనే మత సామరస్యానికి ప్రతీకగా ఉండే పట్టణమని రాబోయే గణేష్ ఉత్సవాలను అందరూ కలిసి శాంతి యుతంగా జరుపుకోవాలని గణేష్ మండపాలవద్ద నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని అదే విధంగా మండపాల వద్ద భద్రత పరమైన చెర్యలు తీసుకొంటూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు .అర్ధ రాత్రి వరకు బయట తిరగవద్దని , సుప్రీం కోర్టు ఉత్తర్వులమేరకు రాత్రి 10 గంటల వరకే స్పీకర్లకు అనుమతి ఉంటుందని మండపాల వద్ద ఎలాంటి డీజే లకు అనుమతి లేదని తెలిపారు. ముఖ్యంగా మండపాలవద్ద చిన్న పిల్లల విషయం లో జాగ్రత్తగా ఉండాలని అవాంచనీయ సంఘటనలు జరుగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ పరికరణల వద్ద జాగ్రత్తగా ఉండి విద్యుత్ పరంగా ఏదైనా ప్రమాదం ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.గణేష్ నిమజ్జనం కూడా శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని పెద్ద విగ్రహాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమీటీ నిర్వాహకులు, విగ్రహ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



కోరుట్ల రూరల్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): కోరుట్ల మండలంలోని మోహనరావు పేట గ్రామంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని దాదాపు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈశిభిరం లో ఐదుగురిని పరీక్షించగా వారికి శస్త్రచికిత్స అవసరం అని అట్టి చికిత్సను ఉచితంగా చేస్తామని తెలిపారు ఈ శిబిరం లో ఐఎంఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా . అనూప్ రావు, ఐఎంఏ కోరుట్ల అధ్యక్షులు రేగొండ రాజేష్, డా. మహాదేవ్, డా. మనోజ్, డా. కేశవ్ స్త్రీల వైద్య నిపుణులు డా. కీర్తి అనూప్ పాల్గొన్నారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్, ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్న వైద్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లిఖార్జున్, సభ్యులు గజం శంకర్, పిన్నంశెట్టి శ్రీధర్, భోగ నవీన్, అల్లే సతీష్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను శుభ్రపరచాలని

## బీజేపీ వినతి



ధర్మపురి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): పట్టణంలో రోడ్డు వెడల్పులో భాగంగా మరియు ప్రస్తుత నిర్మాణంలో ఉన్న పనులు నిర్లక్ష్య వైఖరి వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారను, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు బెజ్జరప్ లవన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మరికొద్ది రోజుల్లో వచ్చే వినాయక చవితి నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని రోడ్ల నిర్మాణ పనులను వేగంగా చేపట్టి, రోడ్లమీద ఉన్న కంకరను ఇసుకను తొలగించ గలరని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క గణపతి మండపానికి ఒక చెత్తను వేయడానికి కుండీని మరియు సిబ్బందితో ప్రతిరోజు శానిటేషన్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్. జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లెర్ల సురేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాసు సత్యనారాయణ. బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, పోగుల గుండయ్య, సూరజ్. రాజేష్, ఆసం సురేష్, పాత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల ఎజెండాపై అస్పష్టత !

ప్రత్యేకంగా నిర్వహించాలనుకుంటున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎజెండా ఏంటన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది. ఎజెండా ఏమిటో ప్రభుత్వానికి మాత్రమే తెలుసు. ప్రతిపక్షాలకు మాత్రం దీనిపై స్పష్టత లేదు. కేవలం భారత్ పేరు మార్పు, జమిలి ఎన్నికల కోసమే ప్రత్యేక సమావేశాల ఎజెండా అని ప్రచారం జరుగుతోంది. విపక్షాలు మాత్రం అన్ని అంశాలపై చర్చ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే సమావేశాల ఎజెండా కోసం సోనియా లేఖ కూడా రాసారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఈ నెల 18 నుంచి 22 వరకు అయిదు రోజులపాటు జరగనున్నాయ్. వర్షాకాల సమావేశాలు ముగిశాక నవంబరు మూడోవారం తర్వాత శీతాకాల సమావేశాలు నిర్వహించడం ఆనవాయితీ. వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11న ముగియగా 40 రోజుల్లోపే ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది.సమావేశాలనుఎందుకు నిర్వహిస్తున్నదీ ప్రభుత్వం ప్రకటించకపోవడంతో వేర్వేరు వర్గాలు భిన్న అంచనా లు వేస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించి ఎన్నికలు నిర్వహించడానికి పార్లమెంటును సమావేశపరుస్తున్నారని కొందరు భావిస్తున్నారు. ఎన్నికలకు ముందు ఉమ్మడి పౌరస్మృతి అమలు, ఓబీసీ వర్గీకరణకు జస్టిస్ రోహిణి కమిషన్ చేసిన సిఫార్సుల ఆమోదం వంటివి చర్చించడానికేనని మరికొందరు చెబుతున్నారు. సమావేశాలను కొత్త పార్లమెంటు భవనంలో నిర్వహించే అవకాశం ఉంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 'ఒకే దేశం.. ఒకే ఎన్నికలు' పేరుతో జమిలి ఎన్నికల బిల్లు తీసుకురాబోతురన్న చర్చ జరుగుతోంది. పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలను కలిపి నిర్వహించడానికి రాజ్యాంగంలో కనీసం అయిదు అధికరణలను సవరించాలి. రాజకీయపార్టీల మధ్య ఏకాభిప్రాయం సాధించాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల అంగీకారం తీసుకోవాలి. అదనపు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు సేకరించాలి. వీటన్నంటిపై నిర్ణయం తీసుకోవడానికే పార్ల మెంట్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వచ్చే ఏడాదిలో అరుణాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, సిక్కిం, హరియాణాల్లోనూ అసెంబ్లీల గడువు ముగుస్తుంది. కేంద్ర ప్రభుత్వం వీటన్నింటితో సంప్ర తింపులు చేపట్టి, లోక్‌సభతోపాటే ఈ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలనూ నిర్వహించే అవకాశముంది. జీఎస్టీని అమలు చేయడానికి మోదీ ప్రభుత్వ హయాంలో 2017 జూన్ 30న పార్లమెంటు సంయుక్త సమావేశాన్ని ప్రత్యేకంగా అర్ధరాత్రి సమయంలో నిర్వహిం చారు. ఈసారి మాత్రం అలా కాకుండా పూర్తిస్థాయి సమావేశాల తరహాలో ఐదురోజులపాటు సభలు జరగనున్నాయి. ప్రధాని మోదీ 73వ పుట్టినరోజు మర్నాడే ఇవి మొదలవుతు న్నాయి. గతంలో స్వాతంత్ర్య రజతోత్సవాలు, స్వర్ణోత్సవాలు, క్విట్ఇండియా 50వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. అయితే సమావేశాలపై కాంగ్రెస్ ముందునుంచి ఘాటుగానే విమర్శిస్తోంది. మోదీ చాలీసా వినడానికి పార్లమెంట్ సమావేశాలకు వెళ్లడం లేదని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. అదానీ గ్రూప్, ఆర్థిక వ్యవహారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, హిమాచల్ ప్రదేశ్‌లో వరదలు, మణిపుర్ అల్లర్లు తదితర అంశాలపై కేంద్రాన్ని నిలదీస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్ల మెంటరీ పార్టీ సమావేశం ఈ నెల 15న ప్రగతి భవన్ లో జరగనుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్య క్షతన జరిగే సమావేశంలో...పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరిం చాల్సిన వ్యూహాలపై చర్చ జరగనుంది. పార్టీ రాజ్య సభ, లోక్ సభ సభ్యులందరూ తప్పకుండా హాజరు కావాలని కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశం పేరు మార్చబోతుందన్న వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మన

దేశం పేరును ఇండియా అని కాకుండా జీ20 సమ్మిట్ ఆహ్వాన పత్రికలో భారత్ అని పేర్కొనడం ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశం అవుతోంది. జీ20 సమ్మిట్ ఆహ్వాన పత్రికలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని ప్రింట్ చేయాల్సింది బదులు ది ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాయడం వివాదాస్పదంగా మారింది. అంతే కాకుండా త్వరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇండియా పేరును మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ తీర్మానాన్ని తీసుకురాబోతోందని జోరుగా ఊహాగా నాలు సాగుతున్నాయి. దేశానికి పేరు మార్పు రాద్ధాంతం అంతా విపక్షాల కూటమికి ఇండియా అని పేరు పెట్టినందుకే అని.. దేశం పేరు మార్పును రాజకీయాల కోసం వాడుకుంటారా అని సోషల్ మీడియాలో నెటిజన్‌లు ప్రశ్నిస్తున్నారు. నిజంగానే ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇండియా పేరును మారిస్తే.. ప్రజలు తమ గుర్తింపు కార్డులను మార్చుకోవాల్సి ఉంటుందని కొందరు అను మానం రేకెత్తిస్తున్నారు. దీంతో పలువురు గందరగోళానికి గురవుతు న్నారు. ఇప్పటికే నోట్ల రద్దు సమయంలో పెద్ద నోట్లను మార్చుకునేందుకు సామాన్యులు బ్యాంకుల ముందు కొన్నిరోజుల పాటు పడిగాపులు కాశా రు. ఇప్పుడు మరోసారి ప్రజలు అలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ముందే కొందరు హెచ్చరిస్తున్నారు.ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం మెలిక పెట్టబోతుందని.. ప్రజలను గందరగోళానికి గురిచేయ బోతుందంటూ విపక్షాలు విమర్శిస్తున్నారు. వాస్తవానికి దేశంలోని ప్రజల ఒదరి దగ్గర ఏదో ఒక గుర్తింపు కార్డు ఉంది. పేదలు ప్రభుత్వ పథకాలను అందుకోవాలంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరి. అటు ఉద్యోగులు ఇంకమ్ ట్యాక్స్ కట్టాలంటే పాన్ కార్డు తప్పనిసరి. విదేశాలకు వెళ్లి చదువుకోవాలన్నా..ఉద్యోగంచేయాలన్నా పాస్‌పోర్టు తప్పనిసరి.వాహనాలు నడపాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. కార్డులన్నింటిపైనా గవర్న మెంట్ ఆఫ్ ఇండియా అనే ఉంటుంది. ఇప్పుడు దేశం పేరు మారిస్తే గవర్నమెంట్ ఆఫ్‌భారత్ అని కార్డులపై ఉండాలి. లేకపోతే గుర్తింపు కార్డు లు చెల్లే అవకాశాలు ఉండవు. దీంతో ప్రజలు మరోసారి ప్రభుత్వ కార్యా లయాల ముందుబారులుతీరివాటినిమార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

# భారత యూనియన్లో విలీనానికి నైజాం విముఖత వైనం

## సెప్టెంబర్ 13 న సైనిక చర్య నేపథ్యం


(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణ కాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు.

పొట్ట కూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు , రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరాటాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు.

నారాయణరావు పవార్, శంశా బాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్ధృతం అయిన వేళ . . .రజాకార్ల హైదరాబాదులో భారత్ తరపున ఏజంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు.

అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో



నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724-1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరాని వైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసు కున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు.

తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచి వేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, ఆగడాలు, భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు.

1946 - 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్ల కు చెందిన ఖాసిం రజ్వీ రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది.

యథాతథ స్థితికి ఒప్పందం...

వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్ధమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగష్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యథాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా కలిపేయమని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి.

ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లొంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారిపోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు..

-ఎడిటర్

# టెక్నాలజీతో





ఎనిమదవ తరగతిలో సైన్స్ మాస్టారు చెప్పింది వినగానే సితార బాధపడింది . సైన్సు మాస్టారుకు కోపం ఎక్కువ. ఏమన్నా అడిగితే తిడతాడు అనుకోని మౌనంగా వుంది.ఇంటికి వచ్చి తాతయ్య దగ్గరకు వెళ్లి "తాతయ్యా ఊరి చివర చెరువు గట్టుమీదున్న పూల మొక్కలపైనా రంగు రంగుల సీతాకోక చిలుకలు ఎగురుతుంటాయి అని మాస్టారు చెప్పారు. వాటిని ఇప్పుడు చూసి రమ్మన్నారు .వెల్దామా తాతయ్యా "అంది సితార "అలాగే వెల్దాము.ఈ రోజే ఎందుకు వెళ్లామన్నారు "అడిగాడు రామూర్తి "రేపు సీతాకోక చిలుకలు జీవితం గురించి పాఠం చెబుతారట ,ఈ రోజు సాయంత్రం చూసి రండి అన్నారు. దానితో పాటు ఇంకొక పని కూడా చెప్పారు ఏం పని "రెండు సీతాకోక చిలుకలు పట్టుకొని వాటిని ఆట్టమీద అతికించాలంట.ఎవరిది బాగుందో వారికి ఎక్కువగా ప్రాక్టికల్ మార్కులు వేస్తానని చెప్పారు. ఆయన చెప్పింది నాకు బాధ కలిగింది. ఆ విషయం చెబితే మాస్టారు తిడుతారన్న భయంతో చెప్పలేదు." "ఎందుకు బాధకలిగింది " "పర్యావరణం దెబ్బతినడం వలన సీతాకోక చిలుకల ఇప్పటికే సంఖ్య తగ్గింది . అటువంటప్పుడు అందమైన సీతాకోకచిలుకలు పట్టి చంపడం సరియైనదిగా అనిపించడం లేదు తాతయ్యా ." "నీవు చెప్పినది నిజమే, కానీ ప్రాక్టికల్ రికార్డు పని ? "అన్నాడు రాంమూర్తి. "తాతయ్యా ,టెక్నాలజీ ఉయోగించవచ్చుగా. సీతాకోక చిలుకలను సెల్ ఫోన్ నుండి ఫోటో తీసి మా మాష్టారు వాట్స్ అప్ కు పంపుతాను. "అంది సితార "ఇది మంచి ఆలోచన."అంటూ మానవరాలితో బయలుదేరాడు రాంమూర్తి మరుసటిరోజు బడికెళ్లింది. సైన్స్ మాస్టర్ వచ్చారు . సీతాకోకలను అతికించిన అట్టను బల్లమీద వుంచసాగారు.సితార లేచి నిలబడి" నేను మీ వాట్స్ అప్ నందు పంపాను సార్." అంది " ప్రతి సంవ త్సరం సీతాకోక చిలుకలు పట్టి తెమ్మని చెప్పేవాడిని , సెక్షన్ మార్కులు ఉంటుందని చాలామంది సీతాకోక చిలుకలను పట్టి వాటిని చంపి ఆట్టమీద అతికించి తెచ్చేవారు. ఇకమీదట అటువంటి రికార్డు పనులు ఇవ్వను" "ఎందుకు సార్ " అడిగింది ఒక అమ్మాయి " టెక్నాలజీతో ఇస్రో చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్ విజయవంతమైన ఈ కాలంలో సీతాకోక చిలుకలు పట్టి తెమ్మనడం బాగోలేదు అంటూ లెక్కల మాస్టర్ వెంకటరమణ చెప్పిన మాటలు ఆలోచింపచేస్తే ,సితార పంపిన ఫోటోలు ఒక దారి చూపించింది. ఇకమీదట ఫోటో తీసి పంపండి."అన్నారు. మాస్టారు వైపు చూస్తూ సంతోషంతో చేతులు జోడించింది సితార.

- ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి, 09787446026

# నేడు ఢిల్లీ పర్యటనకు సిఎం జగన్

## ప్రధాని మోడీ, అమిత్ షాలతో భేటీ

## వచ్చే వారమే అసెంబ్లీ సమావేశాలు



అమరావతి,సెప్టెంబర్12 : సిఎం జగన్ బుధవారం ఢిల్లీ వెళుతున్నారు. అక్కడ ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలను కలుస్తారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో జగన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన తిరిగి వచ్చాక వచ్చే వారంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. వినాయక చవితి తర్వాత అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ప్రకటన చేశారు. అసెంబ్లీలో చర్చించబోయే అంశాలు ఏమిటి అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యవహారంతో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. లండన్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్.. పార్టీ ముఖ్యనేతలు, ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో తాజా పరిణామాలు, శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. చంద్రబాబు అరెస్టు, అదుపులోకి తీసుకునే క్రమంలో జరిగిన ప్రతి అంశాన్ని జగన్ దృష్టికి అధికారులు, పార్టీ కీలక నేతలు తీసుకెళ్లారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, వైసీపీ పార్టీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమయంలో సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన చీఫ్ విప్ ప్రసాదరాజు.. వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు చెప్పారు. 13న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లనున్న జగన్.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం అవుతారని తెలుస్తోంది. చంద్రబాబు అరెస్టు, జమిలీ ఎన్నికలకు కేంద్ర సర్కారు కసరత్తు వేళ.. జగన్ ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వ అవినీతిపై అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని సీఎం జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ జరిగినన్ని రోజులు రోజుకో సబ్జెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు ముఖ్యమంత్రి. ప్రస్తుతం ప్రభుత్వ పని తీరు.. గత ప్రభుత్వం చేసిన అవినీతిపై అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ఎన్నికలకు ముందు అసెంబ్లీ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చ జరపాలని మంత్రులకు, చీఫ్ విప్ లకు సీఎం ఆదేశించినట్లు సమాచారం. వారం రోజులపాటు నిర్వహించాలని అధికార పార్టీ భావించింది. కానీ, ఆ సమావేశాలను వారం నుంచి 10 రోజులకు పొడిగించాలా? లేదా తగ్గించడమా? అనేది ఏపీ ప్రభుత్వం బిజినెస్ అడ్వైజరీ కమిటీ నిర్ణయించనుంది. ఈ భేటీకి ముందే ఏపీ మంత్రివర్గం సమావేశం కానుంది. ఇందులో పలు నిర్ణయాలు తీసుకుంటుంది. సెప్టెంబర్ 15న సచివాలయంలో కేబినెట్ భేటీ జరగనుంది. సభలో ప్రవేశపెట్టబోయే బిల్లులపై ఈ సమావేశంలో చర్చిస్తారు.

## స్థంభంకాడి ప్రకాష్‌కు సన్మానం



హైదారాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు) : అర్పిత సేవా సంస్థ 22 వ వార్షికోత్సవ సంధర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకుని స్తంభంకాడి ప్రకాశ్ ను ఉత్తమ ఉపాధ్యాయులుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సినీదర్శకులు నర్రా శివనాగు, అర్పిత సంస్థ వ్యవస్తాపకులు విజయకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఆండాళ్ నగర్, సాయి గార్డెన్ మిత్రులు శ్రీనివాస్ రెడ్డి పురుషోత్తం, రంజిత్, శివాని, మంజుల, పుష్ప మొదలగువారు ప్రకాశ్ ను అభినందించారు.

## వయోధిక పౌరుల హక్కులు కాపాడండి



కాగజ్ నగర్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ ఈసీ, జిల్లాల జూమ్ మీటింగ్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారావు ఆద్వర్యంలో జరిగింది, ఈ మీటింగ్ లో ప్రతి జిల్లాలో సీనియర్ సిటిజన్స్ రక్షణ, పోషణ పరిరక్షణ కై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు మరియు భారత ప్రధాని నరేంద్ర మోదీ కి పోస్ట్ కార్డుల ఉద్యమం ఉదృతం చేయాలని, 2. సమన్వయ కార్యకర్తలు గా పోలీసు డి జి పి గారి సర్కులర్ 10.8.23 ప్రకారం ప్రతి పోలీస్ స్టేషన్ లో ఇద్దరు సభ్యులను ప్రపోజ్ చేయాలని, వయోధికుల ప్రపంచ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నాయకులు మార్త సత్యనారాయణ, పూర్ణచందర్‌రావు,నారాయణ ఏఎస్ఆర్ మూర్తి,మురళీధర్ రావు, యెల్లా గౌడ్, బంగారు బాబు పాల్గొన్నారు.

## నేడు మంత్రి హరీష్ రావు హుస్నాబాద్ పర్యటన

**నూతన ప్రభుత్వ కార్యాలయ భవనం (ఐఓసి) ప్రారంభం**

**బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఎన్నికల సమాయత్త సభ**

**ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



హుస్నాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా హుస్నాబాద్ మండలం గాంధీనగర్‌లో నిర్మించిన సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐఓసి) బుదవారం ప్రారంభిస్తారని అనంతరం పోతారం (ఎస్) శుభంగార్డెన్ లో జరిగే హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమాయత్త సభకు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు.

## తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన కేశాపూర్ గ్రామస్తులు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 (ప్రజమంటలు): మండలంలోని కేశాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణ మందిరం ముందర ఉన్న ఖాళీ స్థలాన్ని సంఘ భవన నిర్మాణం కొరకు 130 కుటుంబ సంఘ సభ్యులు కృష్ణ మందిరం నుండి డంపింగ్ యార్డ్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో భవనం నిర్మించుకొనుటకు నిర్ణయం తీసుకున్నారు. ఇట్టి భూమికి మా కేశాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘము సభ్యులు మాకు సహకరింకడం లేదు. కావున మా సమస్య పరిష్కరించి భవన నిర్మాణానికి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో 130 కుటుంబ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అర్జీలు అన్ని పరిష్కరించాలి: తపస్



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు ప్రమోషన్లలో ఉపాధ్యాయులు పెట్టుకున్న ఆర్జీలన్ని పరిష్కరించాలని అభ్యంతరాలను పరిశీలించి సీనియార్టీ లిస్టులను ప్రకటించాలని తపస్ జగిత్యాల జిల్లా శాఖ కోరింది ఈ మేరకు జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డికి మంగళవారం ప్రాతినిధ్యం చేశారు. పూర్తి పారదర్శకత పాటించాలని, సీనియర్ లిస్టులో లోపాలు లేకుండా చూడాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఫేక్ సర్టిఫికెట్లు సమర్పించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తదితర అంశాలపై నేడు ప్రాతినిధ్యం చేయనైనది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఐల్నేని నరేందర్ రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాద్ రావులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు.. అర్బన్వెల్త్ సెంటర్ల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి : ఉద్యోగ భద్రత కల్పించాలి

- **దీక్ష శిభిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపిన**
- **జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి దేవేందర్రెడ్డి**



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో తమ హక్కుల సాధన కోసం రిలేదీక్ష చేపట్టిన అంగన్వాడీ టీచర్ల శిబిరాన్ని, అర్బన్ హెల్త్ సెంటర్ల దీక్షా శిబిరాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్రెడ్డి సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ దేవేందర్రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ ఏర్పాటుతో ఉద్యోగాలు వస్తాయని, ఉద్యోగ భద్రత లభిస్తుందని రాష్ట్ర సాధన కోసం రోడ్డెక్కి ఉద్యమిస్తే, రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనలో ఉద్యోగులకు వేధింపులే మిగిలాయని ఆరోపించారు. గర్భిణులు, చిన్నారులకు సకాలంలో పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, వ్యాధుల నియంత్రణ కోసం అర్బన్ హెల్త్ సెంటర్ల ఉద్యోగులు కృషి చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడం లేదని విమర్శించారు. ఆట, పాటలతో చిన్నారులకు ప్రాథమిక విద్యను బోధిస్తూ, వారి భవిష్యత్ ను తీర్చిదిద్దుతూ, ఆరోగ్య సంరక్షణ కోసం నిత్యం పోషకాహారం అందిస్తున్న ఆది గురువులు అంగన్వాడీ టీచర్లని, వారి సేవలను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తూ, అన్ని సర్వేలు అంగన్వాడీ టీచర్లు చేస్తున్నా, వారి డిమాండ్లు నెరవేర్చడంతో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ఉద్యోగాలకు భద్రత కల్పిస్తామని, రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, మరిచారని దుయ్యబట్టారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందన్నారు. అంగన్వాడీ టీచర్లను భయభ్రాంతులకు గురిచేసేలా సమ్మెలో కూర్చున్న అంగన్వాడీ టీచర్ల సెంటర్ల తాళాలు పగులగొడుతూ.... నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. వేతనాల్లో కోత విధిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తమ హక్కుల సాధన కోసం సమ్మె చేయడం ఉద్యోగుల హక్కు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ టీచర్లు, అర్బన్ హెల్త్ సెంటర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని విజయలక్ష్మీదేవేందర్రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు రఘువీర్ గౌడ్, నాయకులు తోట నరేశ్, పెద్దులు పాల్గొన్నారు.

## తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ పొంది విద్యుత్ వినియోగించుకోవాలి

**ఎస్.ఈ. సత్యనారాయణ**

జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): వినాయక మండప నిర్వాహకులు విద్యుత్ వినియోగం కోసం దగ్గరలోని లైన్/ పోల్ నుండి కొక్కాలు వేసి విద్యుత్ వాడటం ప్రమాదకరం దీని వలన కొక్కీలు వేయబడినచోట లూజ్ కాంటాక్ట్ వలన వైరులు కరిగిపోయి తెగిపోయే ప్రమాదం ఉంది, అంతే కాకుండా గాలిదూమరం వచ్చినపుడు కొక్కిలలోని రెండు వైర్లలో ఒక వైరు ఊడిపోయి కింద పడినచో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. కావున ప్రతి వినాయక మండపం వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారిచే తీసుకున్న అనుమతి తో పాటు ఈ కింది తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ చార్జీలు లోడ్ వారీగా చెల్లించ గలరని తెలిపారు.1 కిలో వాట్ లోడ్ వరకు 10 రోజులకు రూ 1560/-బీ 1 నుండి 1.5 కిలో వాట్ లోడ్ వరకు 10 రోజులకు రూ. 2300 /- 1.5 నుండి 2.0 కిలో వాట్ లోడ్ వరకు 10 రోజులకు. రూ. 3020 /-బీ 2 కిలో వాట్ల పైబడిన రూ. 3020/ మరియు ప్రతి కిలోవాటుకు. రూ.1520 చెల్లించాలి. పై చార్జీలు చెల్లించినచో పోలు పైన అధికారికంగా కనెక్షన్ ఇవ్వబడును. అంతేకాకుండా పై చార్జీలు చెల్లించిన చోట అవసరం అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయబడును. ప్రతి వినాయక మండపం వారు అతుకులు లేని కనెక్షన్ వైరు మరియు ఆన్ మరియు ఆఫ్ చేయడానికి ఎంసిబి మెయిన్ స్విచ్ మరియు నాణ్యత కలిగిన విద్యుత్ పరికరాలు వాడి ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మన జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని విధాలా తగు జాగ్రత్తలు తీసుకొని, విజయవంతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకుందామని ఎస్ ఈ జి. సత్యనారాయణ, టీఎస్ఎన్ పి డిసి ఎల్ జగిత్యాల ఒక ప్రకటనలో కోరారు.

## ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా మైలారపు రాంబాబు



మెట్‌పల్లిసెప్టెంబర్ 12 (ప్రజామంటలు): పట్టణంలోని వాసవి గార్డెన్లో మంగళవారం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి 1141 ఓట్లకు 732 ఓట్లు పొలయ్యాయి. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా మైలారపు రాంబాబు కు 529 ఓట్లు సమీప అభ్యర్థి దొమ్మాటి ప్రవీణ్ కు 201 ఓట్లు వచ్చాయి చెల్లని ఓట్లు 2 మెజార్టీ328 ఓట్ల మెజార్టీ తో మైలారపు రాంబాబు ఎన్నికయ్యారని ఎన్నికల కన్వీనర్లు మంచాల రవీందర్, కంటాల మధు చందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.... నాపై ఎంతో నమ్మక%శీ% ఉంచి నాకు ఓటేసి గెలిపించిన ఆర్యవైశ్య కుల బాంధవులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చేసిన వాగ్దానాలను నెరవేరుస్తానని కష్టసుఖాల్లో ముందుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## ఈనెల 19న జగిత్యాల మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): ఈనెల 19న జగిత్యాల మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం రోజున ఉదయం 11:30 నిమిషాలకు అధ్యక్షురాలు మలాసపు లక్ష్మి (ఇన్చార్జి) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందని, సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి సంబంధించి ఎంపీడీవో రాజేశ్వరి వివరములు గురించి తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 143 ప్రకారం మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, పార్లమెంట్ సభ్యులు (నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం) శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు ఇట్టి సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం153 ప్రకారం శాశ్వత ఆహ్వానితులుగా షెడ్యూల్ కులాలు మైనార్టీ వర్గ సంక్షేమ , అభివృద్ధి శాఖ మాత్యులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, ప్రాథమిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు, సింగిల్ విండో , గ్రంథాలయ అధ్యక్షులు హాజరు కావలసిందిగా తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు ఈ సర్వసభ్య సమావేశానికి సమగ్ర నివేదికలతో సమావేశంలో పాల్గొనాలని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై జవాబులతో పాటుగా నూతన అంశాలతో కూడిన ఎజెండా తయారు చేసుకుని 15.09.2023 తేదీలోపు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని జగిత్యాల ఎం.పీ.డీ.వో. ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జాగృతి పోలీస్ కళా బృందం ప్రదర్శనలు

**యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు**



తరిగొప్పుల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): వరంగల్ నగర పోలీస్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ ఐప్పిఎస్ ఆదేశాల మేరకు రాత్రి 6:45 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామంలో చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, సిసి కెమేరాలు, మరియు గుట్క, గంజాయి, డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో, ముసలి తల్లితండ్రులను మంచిగా చూసుకోవాలని, తదితర అంశాలపై పాటల ద్వారా, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శిస్తు 1930 సైబర్ టోల్ నంబర్ గురించి చెప్పినారు. ఈ కార్యక్రమానికి తరిగొప్పుల ఎస్ఐ, ఏఎస్ఐ, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ,పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, హెూంగార్డ్స్, శ్రీనివాస్, విక్రంరాజ్ నారాయణ, చిరంజివి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష

**జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత**



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు మన బడి అనే కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాటశాలలో అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. మాతా శిశు కేంద్రంలో ప్రసవాలు సంఖ్య పెరిగిందని, కాని సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు సానిటేషన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించినారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జిల్లాలోని అధికారులు ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో పని చేసి జగి త్యాల జిల్లాను రాష్ట్రంలో ముందజలో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నరేష్, జిల్లా పరిషత్ సభ్యులు మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే డీలర్ల పై చర్యలు

**జిల్లా వ్యవసాయ అధికారి పి. సురేష్ కుమార్**



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): జిల్లాలో ఎరువుల డీలర్లు ఎవరైనా కృత్రిమంగా యూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మకాలకు పాల్పడినచో అట్టి డీలర్ల పైన ఎఫ్‌సిఓ నియమాల ప్రకారం చర్యలు తీసుకొని అట్టి డీలర్ల ఎరువుల దుకాణ అనుమతిని రద్దుచేసి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి పి.సురేష్ కుమార్ తెలిపారు, రైతులకు జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని మార్క్ఫెడ్ వద్ద ఈ పంట కాలానికి సరిపడినంత ఎరువుల నిల్వలు ఉన్నాయని రైతులు గమనించగలరని తెలిపారు. ప్రైవేట్ డీలర్లు యూరియా అమ్మకంలో నిబద్ధతను పాటించాల్సిందిగా తెలుపుతూ ఎరువుల అమ్మకంలో క్రింది సూచనలు ఇవ్వడం జరిగింది. అధిక ధరలకు అమ్మ కూడదు నిర్దేశిత ధరలకు మాత్రమే అమ్మాలి. అర్హత మరియు సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే అమ్మాలి. ఎరువుల అమ్మకము పారదర్శకంగా ఉండాలి. ఈ పాస్ లో దుకాణాదారులు ఎరువుల కొనుగోలు , అమ్మకాలు మరియు నిల్వలను ప్రతి రోజు నమోదు చేస్తూ క్రయ విక్రయాలలో పారదర్శకత చూపించాలి. స్టాక్ బోర్డ్ ను తప్పనిసరిగా తెలిసే విధంగా అమర్చాలి. దుకాణదారులు అమ్మే ఎరువులకు సంబంధించి అన్ని రకాల పత్రాలను విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుకోవాలి. తనిఖీ అధికారులు ఏ సమయంలో వచ్చిన ఎరువులకు సంబంధించిన పత్రాలు చూపించాలి. గడువు ముగి సిన అనుమతి పత్రాలతో ఎరువులను విక్రయించ కూడదు. అక్రమ నిల్వలు ఉంచకూడదు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండలం వ్యవసాయ అధికారిసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు విద్యా బోధన చేయడం గొప్ప విషయం

## ఐ.ఈ.ఆర్.పీ. ల పాత్ర అమోఘం

## రాష్ట్ర సదస్సు లో వినోద్ కుమార్



హైదరాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేయడం చేయడం గొప్ప విషయమని, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ (ఐఈఆర్‌పి) పాత్ర అమోఘం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం శ్రీనగర్ కాలనీలోని సత్య సాయి నిగమాగమంలో జరిగిన ఐ.ఈ.ఆర్.పీ. ల రాష్ట్ర సదస్సులో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ బుద్ధి మాంద్యం, మానసికంగానూ, అంగ వైకల్యంగానూ బాధపడుతున్న పిల్లలకు, కళ్ళు కనిపించని, చెవులు వినిపించని పిల్లలకు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేస్తున్న ఐ.ఈ.ఆర్.పీ. ల సేవలు సమాజంలో ప్రతి ఒక్కరికీ కదిలిస్తాయి అని తెలిపారు. ఈ విషయంలో ఎంతో ఓపికతో విద్యా బోధన చేస్తున్న ఐ.ఈ.ఆర్.పీ.ల ఉద్యోగ సర్వీస్ ను క్రమబద్ధీకరణ చేసే విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని వినోద్ కుమార్ హామీనిచ్చారు.మనస్సు ఉన్న మారాజు, ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారం కోసం నిరంతరం తపించే గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ నాటి, నేటి పరిస్థితులను వినోద్ కుమార్ సోదాహరణంగా వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో దగా పడ్డ తెలంగాణ, స్వరాష్ట్రం తెలంగాణ సిద్ధించిన తర్వాత సాధించిన ప్రగతిని వినోద్ కుమార్ తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పీ.ఆర్.టీ.యు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, నాయకులు చెన్న కేశవ రెడ్డి, మోహన్ రెడ్డి, ఇన్నా రెడ్డి, ఐ.ఈ.ఆర్.పీ. రాష్ట్ర అధ్యక్షులు సిల్వేరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డుతో కార్మిక కుటుంబాలకు అనేక ప్రయోజనాలు



మహాదేవపూర్ సెప్టెంబర్ 12 (ప్రజా మంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాల యం ఆవరణలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్నవారికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది రక్త మూత్ర నమూనాల సేకరించి 50 రకాల ఆరోగ్య పరీక్షలు చేసి వారం రోజుల్లో రిపోర్టులు అందజేస్తాం అన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రతి ఒక కార్మిక కుటుంబానికి లేబర్ కార్డుతో అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని కార్మిక కుటుంబానికి అన్ని రకాల బీమా సదుపాయం ఉంటుందని వైద్యంతో పాటు పిల్లల చదువుకు సంక్షేమ పథకాల నుండి లబ్ధి పొందడానికి అనేక రకాల ప్రయోజనాలు లేబర్ కార్డుతో ఉన్నాయని భవన నిర్మాణ కార్మికులు తాపీ పని చేసేవారు ఎలక్ట్రిషన్లు ప్లంబర్లు కార్మికులు రైతు కూలీలు వృత్తి పని చేసేవారు భద్రత లేని వృత్తుల వారు లేబర్ కార్డుతో అనేక రకాల ప్రయోజనాలు పొందుతున్నారని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు ఈ కార్యక్రమంలో సిఎస్ సి హెల్త్ క్యాంప్ వైద్య బృందంతో పాటు ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

## సిఐటియు మున్సిపల్ అధ్యక్షుడు ఎండి అజ్జు



హుజురాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు నాయకులు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు 21 వేల రూపాయల వేతనం ఇస్తున్నట్టు మాకు కూడా అదే విధంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూముల కుమారస్వామి, ఉపాధ్యక్షురాలు ఆర్ సారోజన, ఉపాధ్యక్షులు ఆర్ క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు గొట్టం రాజమౌళి, ఉపాధ్యక్షురాలు గొర్రె సమ్మక్క, సహాయ కార్యదర్శి జేల్ల రాజేష్, కోశాధికారి రొంటాల రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బోరగాల రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ వావిలాల చిరంజీవి, ముఖ్య సలహాదారుడు అందె వీరస్వామి, కార్యవర్గ సభ్యులు ముక్క బిక్షపతి, రామగిరి సులోచన, మాడపాక ఐలయ్య, గుడ్డేలుగుల శ్రీనివాస్, పోగుల జయ, మిడిదొడ్డి సుశీల, రొంటాల మహేష్, మొలుగూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

## టి.పి.సి.ఏ.రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య




జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాద్ చిక్కడపల్లి లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన ప్రతి నెలా మొదటి తేదీన పెన్షన్లు చెల్లించాలని తమ అసోసియేషన్ డిమాండ్ చేసినప్పటికీ ఈ నెల అతి జాప్యంతో అవడంతో పెన్షనర్స్ పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పీఆర్సీ పెంపు త్వరలోనే ఇస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రము లోని దాదాపు 3 లక్షల మంది సర్వీస్ పెన్షనర్స్ కు,9 లక్షల మంది ఫామిలీ పెన్షనర్స్ కు ప్రయోజనం కల్గించేలా వెంటనే ప్రకటించాలన్నారు. ఇంకా రావాల్సిన డి.ఏ.లు విడుదల చేయాలని, ఆరోగ్య ట్రస్ట్ నెలకొల్పాలని, అన్నీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని మంత్రి హరీష్ రావు ను కోరామన్నారు. గ్రంధాలయ సిబ్బందికి, దేవాదాయ, మార్కెట్, అటానామాస్ బాడీ సిబ్బంది మెడికల్ రియంబర్స్మెంట్, ఈ.హెచ్.ఎస్. సౌకర్యాలు కల్పించాలని, ఇంకా పెన్షనర్స్ ప్రయోజనాలకు పలు డిమాండ్ల పరిష్కారం కోరారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవ రెడ్డి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పి సి.హన్మంత రెడ్డి, లతో పాటు 33 జిల్లాల కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నేత సతీష్



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్ మాదిగ బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం నక్క సతీష్ తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకోగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని సంజయ్ కుమార్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత బలపరచడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత సతీష్, తాండ్ర జలంధర్, కొత్తూరు తిరుపతి, గంగారం, నర్సింగ్, అశోక్, ప్రశాంత్, తిరుపతి తోపాటు పలువురు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజామంటలు) : ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, ఇద్ – మిలాదున్నబి పండుగ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాష్మి భాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... గత అనుభవాల దృష్టిలో పెట్టుకుని గణేష్ ఉత్సవాలను, ఇద్ – మీలాదున్నబి పండుగను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. వివిధ మాధ్యమాలలో సోషల్ మీడియా ద్వారా వచ్చే వదంతులను నమ్మకుండా సంబంధిత పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, పంచాయితీ ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం శోభాయాత్ర వరకు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాసర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హానికలిగిస్తాయన్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా చెట్టసేకరణ సజావుగా చేయవచ్చని అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని చెప్పారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ను కూడా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ గణేష్ మండపం వద్ద అవసరమైన, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేస్తున్నట్లు, గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, అన్ని మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, అదనపు ఎస్పీ ప్రభాకర్, ఆర్డీవోలు, డీఎస్పీలు, మున్సిపల్ కమిషనర్స్, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, వివిధ ప్రాంతాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



సారంగాపూర్ సెప్టెంబర్12 (ప్రజామంటలు): మండల కేం ద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్ గారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది మహిళలకు ఆరోగ్య మహిళ పథకం పై అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్య మహిళ పథకంలో భాగంగా 8 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఆరోగ్య మహిళ కేంద్రాల్లో మహిళ సిబ్బంది మహిళలకు ఆరోగ్య పరీ క్షకు చేస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షే మానికి కేసీఆర్ గారు పెద్దపీట వేశారని, మహిళల భద్రత కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా షీ టీమ్స్ ఏర్పాటు చేశారని అన్నా రు. కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, అమ్మ ఒడి వాహనం, డబల్ బెడ్ రూమ్, రేషన్ కార్డుల్లో, గృహ లక్ష్మి పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ అనేక పథకాల్లో మహిళా ప్రాధాన్య పథకాలు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీదర్, కేడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు, ఎంపీపీ కోల జమున శ్రీనివాస్, జడ్పిటిసి మనోహర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుర్రాల రాజేందర్రెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కొలుముల రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి, ముక్క శంకర్, సుధాకర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు, మహిళలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బిజెపి దొందూ.. దొందే

- సోనియా గాంధీ సభను జయప్రదం చేయాలి
- డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపెల్లి సెప్టెంబర్ 12 (ప్రజామంటలు): ప్రజలకు ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చిన హామీలను విస్మరించడంలో కేంద్రంలోని బిజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు దొందు దొందేనని డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. మంగళవారం గొల్లపల్లి ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల హైదరాబాదులోని తుక్కుగూడలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విజయభేరి సభ జరుగుతుందని ఆ సభకు జగిత్యాల జిల్లా నలుములల నుంచి పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాల వివిధ కుల సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల ప్రజలు, అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి సర్కార్, రాష్ట్రంలోని బీఆర్ఎస్ సర్కార్లు పాలనలో అని రంగాల్లో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిం చారు. దేశవ్యాప్తంగా మతతత్వం వంటి విషాన్ని ప్రజలు నింపుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ పబ్బం గడుపుతోందని రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత హామీలతో కాలం వెళ్ళబుచ్చుతుందని విమర్శించారు. రాబోవు రోజుల్లో కేంద్రంలోని బిజెపికి , రాష్ట్రంలోని బీఅర్ స్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారద్యంలో పార్టీకి, వెన్నుదన్నుగా నిలిచి పార్టీకి పూర్వ వైభవం తేవాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ధర్మారం, బుగ్గారం, పెగడపల్లి వెల్గటూర్, మండలాల పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, దినేష్ శైలేందలర్ రెడ్డి, రాములు ఉపాధ్యక్షులు నర్సాగౌడ్ , సర్పంచులు నిశాంతి రెడ్డి, శోభారాణి గంగాధర్, సత్యనారాయణ ఎంపిటిసి లంభ దనవ్వ లక్ష్మణ్, యూత్ మండల అధ్యక్షుడు ఒరగంటి తిరుపతి వెల్గటూరు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు రమేష్, ఉపసర్పంచ్ శ్రీధర్, హరి కిరణ్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఓరుగుల శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సురేందర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుమల లక్ష్మణ్, కోక్కుల జలెందర్ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళాలు పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచిన అధికారులు



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజా మంటలు) : జిల్లా కేంద్రంలోని 13వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో ఉద్యోగి తమ డిమాండ్ల సాధన కోసం కేంద్రాన్ని మూసివేసి ఉంచగా మంగళవారం ఐ సి డి ఎస్ అధికారులు, సీడీపీఓ వీరలక్ష్మీ, సూపర్వైజర్ సుప్రజలు, అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పరిశీలించి, కేంద్రానికి తాళం వేసి ఉండడాన్ని గమనించి, పోలీసుల సహకారంతో అంగన్వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టి కేంద్రాన్ని తెరిచారు. ప్రజలంతా గమనిస్తుండగానే ఈ వైనం చోటు చేసుకోవడంతో ప్రజలు నివ్వెరపోయారు.

# సమగ్ర శిక్ష నిరసన ఉద్యోగుల అర్ధ నగ్న ప్రదర్శన



జగిత్యాల సెప్టెంబర్ 12 (ప్రజా మంటలు) : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో బతుకుతున్నామని, ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## నూతన నాయకత్వం తప్పనిసరి

హైదరాబాద్, సెప్టెంబర్ 12: ఏపీకి నూతన నాయకత్వం అత్యవసరమని బీఆర్ఎస్ ఏపీ చీఫ్ డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ, వైసీపీ నాయకత్వంతో విసిగి వేసారిన ఆంధ్ర ప్రజానీకానికి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయంగా మారిందని తెలిపారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ, వైసీపీ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను అడ్డు పెట్టుకొని ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేయడం బీజేపీ, వైసీపీకే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మోడల్ అభివృద్ధిని ఏపీ ప్రజలు కాంక్షిస్తున్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ కీలక పా త్ర పోషించనున్నదని ధీమా వ్యక్తం చేశారు.

## పివోకేను విలీనం చేస్తాం..కేంద్రమంత్రి వికె సింగ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్12 : పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై కేంద్ర మంత్రి వీకే సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీవోకే త్వరలో భారత్‌లో కలిసిపోతుందని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని దౌసాలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతాన్ని (పీవోకే) భారత్‌లో విలీనం చేయాలంటూ పీవోకే ప్రజలు చేస్తున్న డిమాండ్లపై మీడియా కేంద్ర మంత్రిని ప్రశ్నించింది. ఇందుకు ఆయన సమాధానిమిస్తూ.. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) తనంతట తానే భారత్‌లో విలీనమవుతుందన్నారు. అయితే అందుకు కొంత సమయం పట్టొచ్చన్నారు. భారతదేశంలో కలుస్తామంటూ ఇటీవలే పీవోకే ప్రజలు భారీ ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి వీకే సింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## రూ. 10లక్షలతో యాదవ సంఘం భవన నిర్మాణం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, సెప్టెంబర్ 12 : నగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించ తలపెట్టిన యాదవ సంఘం సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పాలకుర్తిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం సభ్యులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండో విడత పంపిణీ, కమ్యూనిటీ హాలు, గంగదేవి గుడి నిర్మాణాలకు స్థలాలు కావాలని అడిగారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ వెంటనే వారికి పది లక్షలు మంజూరు చేశారు. అలాగే త్వరలోనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కమ్యూనిటీ హాలు, గంగదేవి గుడి నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి, కేటాయించాలని పాలకుర్తి తహసీల్దారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి యాదవ సంఘం నాయకులు, యాదవులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లాలో విషాదం



విశాఖపట్నం సెప్టెంబర్ 12 : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో విషాదం నెలకొన్నది. ఏ కష్టం వచ్చిందో తెలియదుకానీ ఓ కుటుంబం బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఎండీ మొహినుద్దీన్ అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి విశాఖపట్టణంలోని మర్రిపాలంలో ఉంటున్నారు. ఆయనకు భార్య సంషినిషా, కుమార్తె జహీదా, కుమారుడు అలీ ఉన్నారు. ఆయనకు విజయనగరం జిల్లా కొత్తవలస సమీపంలోని చింతపాలెంలో కొంత వ్యవసాయ భూమి ఉంది. సోమవారం సాయంత్రం కుటుంబసభ్యులంతా కలిసి పొలంవద్దకు వెళ్లారు. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ, అందరూ బావిలో దూకారు. ఈ ఘటనలో మొహినుద్దీన్, అతడి భార్య సంషినిషా, కుమార్తె జహీదా చనిపోగా.. కుమారుడు అలీ ప్రాణాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేని పోలీసులు.. వారి ఆత్మహత్యకు గల కారణాలేంటనే విషయంపై దర్యాప్తు చేస్తున్నారు.

## నెల రోజుల నుంచి ఆర్‌టిసి బిల్లు పెండింగ్‌లో : అశ్వద్ధామరెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్ 12 : సుమారు నెల రోజుల నుంచి ఆర్టీసి విలీన బిల్లు పెండింగ్ లో ఉందని.. ప్రభుత్వం నుంచి నాలుగు రోజుల క్రితం వచ్చిన బిల్లును గవర్నర్ న్యాయ నిపుణుల సలహా కోసం పంపించారని టీఎస్ఆర్టీసీ జేఏసీ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి అన్నారు. తమ వద్దకు వచ్చిన బిల్లుపై పది సూచనలు చేసినట్లు గవర్నర్ తెలిపారన్నారు. ఆర్టీసీ బిల్లును ఆమోదించాలని గవర్నర్‌ను కోరామని.. అందుకు గవర్నర్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. రెండు రోజుల్లో సరైన సూచనలు చేసి నిర్ణయం తీసుకుంటాను అని గవర్నర్ తెలిపారన్నారు. పదవీ విరమణ పొందిన వారికి సంస్థ తరపున రావాల్సినవి అందించాలని కోరామన్నారు. వేతన సవరణ అంశాలు, సీసీఎస్ డబ్బులు కూడా ప్రభుత్వం వాడుకుందని.. ఆసుపత్రి సేవలు, ఆర్టీసి ఆస్తులు, అప్పులు తదితర అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని అశ్వద్ధామ వెల్లడించారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో రచ్చరచ్చ

ఖమ్మం,సెప్టెంబర్ 12 : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విజయభేరీ సభ సన్నాహక సమావేశం రసాబాసగా మారింది. సమావేశంలో రేణుకా చౌదరి వర్గీయులు ఆందోళనకు దిగారు. సమావేశంలో ప్రసంగిస్తున్న వి.హనుమంతరావును రేణుక వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో వీహెచ్ మైక్ విసిరేసి ప్రసంగం ఆపేశారు. ఆ వెంటనే సమావేశం నుంచి భట్టి విక్రమార్క బయటకు వెళ్లిపోయారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సన్నాహక సమావేశంలో రేణుక చౌదరి మాట్లాడుతూ.. అందరం ఐక్యంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకొద్దామన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జిల్లా అని నిరూపిద్దామన్నారు. కార్యకర్తలను వేధించారని.. ఇబ్బందులు పెట్టారని.. కష్టాలు పెట్టారని.. అవన్నీ తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు నిలబడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని రేణుక చౌదరి అన్నారు.

## గిరిజనుల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల అభివృద్ధి : ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి సెప్టెంబర్12 : గిరిజనులు, ఆదివాసీల ఏండ్ల గోసను సీఎం కేసీఆర్ ఎడబాపి గిరిజనులకు రిజర్వేషన్లు పెంచి వారి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుంటే.. ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటిస్తున్నారు. పెద్ద వంగర మండలంలో తండా బాట నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. ఒక్కో గ్రామానికి కోటి రూపాయలతో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలతో గతంలో కనీవినీ ఎరగని రీతిలో తండాలను సైతం గ్రామాలకు దీటుగా అభివృద్ధి పరచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్‌ని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతున్నదని మండిపడ్డారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల బీఆర్ఎస్ కావాలో తేల్చుకోవాలన్నారు. గ్రామాలకు దీటుగా తండాలను తాను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమేగాక, ఒక్కో తండాకు కోటి రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. గిరి జిల్లా అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్ కి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

# అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చెయ్యాలి

- రిటైర్మెంట్ బెన్ఫిట్స్ పెన్సన్ అమలు చెయ్యాలి..
- టీచర్లకు 26 వేయ్యాల కనీస వేతనం అమలు చెయ్యాలి
- తెలంగాణ అంగన్వాడి ఉద్యోగుల జే ఏ సి డిమాండ్



ఎల్కాతుర్తి సెప్టెంబర్ 12 (ప్రజా మంటలు) : స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ చేపట్టిన నిరవధిక సమ్మెను జయప్రదం చేయుటకు టీచర్లు. ఆయాలు కంకణం కట్టు కున్నారని, మా డిమాండ్లను వెంటనే అమలు చేయాలని సిఐటియుసి. ఎఐటియు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతు ఒదని, రానున్న రెండు సంవత్సరాల అర్ధ దశబ్ది ఉత్సవాలు జరుపుకొనుటకు సిద్ధంగా ఉన్నామని అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మరియు తెలంగాణ ఉద్యమ సమయములో అనేక పోరాటాలు చేశామని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అమలు చేయకపోవడంతో, రాష్ట్ర అంగన్వాడి ఉద్యోగులు తీవ్ర నిరాశతో ఉన్నట్లు తామ ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70.వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని, తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలతో పాటు, ఈతర రాష్ట్రాలలో ఉద్యోగ భద్రత, సరైన వేతనం ఇస్తున్నారని, కేరళ, అస్సాం రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్, పండుగ బోనస్ కల్పించిందని వీరు తెలిపారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడి టీచర్లు సమ్మె లో పనిచేస్తున్న సిఐటియు ఏఐటియుసి డిఆర్టియు సంఘాల జాయింట్ సమావేశంలో ఆగస్టు 12న హైదరాబాద్ లో సమావేశం జరిగిందని, అంగన్వాడీలకు 26 వేల కనీస జీతం, రెండు లక్షల ప్రమాద బీమా, ఆసరా పెన్షన్, 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని అక్కడ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐటియుసి సంఘాల జేఏసీ సభ్యులు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం

### కాంగ్రెస్, బిజెపిలకు బుద్ధి చెప్పడం ఖాయం
### మంత్రి వేముల ప్రశాంతరెడ్డి




నిజామాబాద్,సెప్టెంబర్12 :సీఎం కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఇది గమనించి తమ పీఠాలకు ఎసరు వస్తుందనే కాంగ్రెస్, బిజెపిల నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పూర్తి ఆధిపత్యంతో ప్రభుత్వంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణలో పదేళ్ల నాటికి, నేడు ఉన్న పరిస్థితులను ప్రజలు గమనించాలన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ వెంట ప్రజలు నిలువాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కళ్లముందు కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని నాటి పాలకులు చెప్పారని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా 24గంటలపాటు విద్యుత్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వస్తే కాంగ్రెసోళ్లు 3గంటల కరెంటు ఇస్తరంటా, బీజేపీ వాళ్లు మోటర్లకు మీటర్లు బిగిస్తామంటున్నారని తెలిపారు. మోటర్లకు మీటర్లు పెడితే తెలంగాణకు రూ.25వేల కోట్లు ఇస్తామని కేంద్రం చెప్పినా సీఎం కేసీఆర్ పట్టించుకోకుండా రైతులకు ఉచిత కరెంట్ అందిస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ కాళేశ్వరం నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ 60ఏండ్లు పరిపాలించినప్పటికీ నేటి ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపుతోందన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో లేవని మంత్రి అన్నారు. 60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎట్ల చేస్తదో ప్రజలు ప్రశ్నించాలన్నారు. ఆసరా పింఛన్లతోపాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ తదితర పథకాలను సీఎం కేసీఆర్ వచ్చాకే అమలమయ్యాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.

# ప్రపంచం మెచ్చే విధంగా తెలంగాణ అభివృద్ధి

### హ్యాట్రిక్ కొట్టి సిఎం కావడం ఖాయం
### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్12 : ప్రపంచ దేశాలను సైతం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆకర్శిస్తున్నాయని, దీంతో తెలంగాణ ఖ్యాతి నలుదిశలా వ్యాప్తి చెందిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అన్నివర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ ముందుకు సాగుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన వారంతా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రపంచ దేశాలు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల వైపు చూస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతే గ్రామాల అభివృద్ధి జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు గ్రామాల్లో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, ప్రతి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అధికారులు కష్టపడి పని చేస్తున్నారని కొనియాడారు. అంతకుముందు 8,690 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం 3,414 గ్రామ కార్యదర్శులు ఉండే వారన్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందన్నారు. ఈ దుస్థితిని మార్చేందుకు 9,355 మంది కార్యదర్శులను కొత్తగా నియమించడంతో 2,769 మంది గ్రామ కార్యదర్శులు పనిచేస్తున్నారన్నారు. దీంతో ప్రతి గ్రామానికి పంచాయతీ కార్యదర్శి కలిగిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణెళి అన్నారు. రాష్ట్రంలో 8,900 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పని చేస్తుండగా అందులో ఇప్పటివరకు 4,600 మందిని గ్రేడ్-4కు క్రమబద్ధీకరించినట్లు మంత్రి తెలిపారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. పాత పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధిని మన రాష్ట్రంలో చేసి చూపించామని తెలిపారు. కేంద్రంతో సమానంగా కేవలం మన ప్రభుత్వమే నిధులను మంజూరు చేస్తుండడం వల్ల ప్రతి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి జరుగుతోందన్నారు. హరితహారం కార్యక్రమాన్ని సర్పంచ్‌లు పోటీపడి విజయవంతం చేస్తున్నారన్నారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతీ గ్రామానికి ట్రాక్టర్ కొనుగోలు చేసి ఇవ్వడంతో ఉదయమే తడి, పొడి చెత్తను సేకరించి ఎరువును తయారు చేసే స్థాయికి జీపీలు చేరాయన్నారు. గంగదేవిపల్లె ఒక



ఊరుకే ఆనాడు అవార్డులు వచ్చేవని, ఇప్పుడు అన్ని గ్రామాలు, ప్రతీ కేటగిరీకి దేశవ్యాప్తంగా అనేక అవార్డులు వస్తున్నాయని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ ఒక విజన్‌తో చేసిన అభివృద్ధి వల్లనే నేడు మనకు అవార్డులు వస్తున్నాయన్నారు. అలాగే, ప్రతి చెరువు నీటితో కళకళలాడుతోందన్నారు. ఒకప్పుడు పల్లెటూరుకి పోవాలంటే ఆలోచించే వారు నేడు ప్రతీ పండుగకు గ్రామాలకు పోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. మరోమారు కెసిఆర్ హ్యాట్రిక్ సాధించి సిఎం అవుతారని అన్నారు.

## తెలుగువాడి సత్తా చూపెడతాం

### కక్షసాధింపు తప్ప చేసేది ఏమీ లేదు : నందమూరి బాలకృష్ణ



మంగళగిరి సెప్టెంబర్ 12 : రాజకీయ కక్షసాధింపులు తప్ప సీఎం జగన్ ప్రభుత్వం చేసిందేమీ లేదని హిందూపుం ఎమ్మెల్యే, టీడీపీ నేత బాలకృష్ణ అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ స్కామ్‌ను సృష్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అవినీతి జరిగిందని బాబుపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని.. ప్రతిపక్ష నేతపై కక్ష సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకున్నదని విమర్శించారు. అవినీతి జరిగితే ఛార్జ్‌షీట్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. అక్రమాలు జరిగితే ఆధారాలు చూపించాలి కదా అని నిలదీశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై బాలకృష్ణ మంగళగిరిలో మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం వేలాది మంది యువతకు ఉపాధి కల్పించిన సంగతి మరిచారా అన్నారు. తెలుగువాడి సత్తా, పౌరుషాన్ని చూపెడదామని.. ఎవరూ భయపడాల్సిన పనిలేదని.. తానున్నాని వెల్లడించారు. చంద్రబాబుకు సానుభూతి తెలిపిన ప్రతిఒక్కరినీ కలుస్తామన్నారు. రాష్ట్రం కోసం ప్రతిఒక్కరూ ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.తన నియోజకవర్గం హిందూపురంలో 1200 మందికి ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. డిజైన్ టెక్ సంస్థకు జగన్ ప్రభుత్వం (అఓ ఏజీఐజీని) అభినందన లేఖ ఇచ్చిందని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ముందుగా గుజరాత్‌లో ప్రారంభించారని చెప్పారు. సీఎం కేవలం పాలసీ మేకర్ మాత్రమేనని, అధికారులే పథకాలను అమలు చేస్తారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌ను అజేయ కల్లం ప్రతిపాదిస్తే.. ప్రేమ్‌చంద్రారెడ్డి అమలు చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.370 కోట్లు ఖర్చు చేసిందని, 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చారన్నారు. ఎలాంటి ఆధారాలు చూపించకుండా చంద్రబాబును అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద విద్యార్థుల కోసం ఆయన ఎన్నో విద్యాసంస్థలు తీసుకొచ్చారని చెప్పారు. జగన్ జైలులు వెళ్లొచ్చారని అందరినీ పంపాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అవినీతి సృష్టించి చంద్రబాబును అరెస్టు చేశారని విమర్శించారు. జగన్‌పై ఈడీ సహా అనేక కేసులున్నాయని, బెయిల్‌పై బయట తిరుగుతున్నారని చెప్పారు. మొరిగితే పట్టించుకోనని, అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలు అనుభవించింది చాలని, మార్పుకోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. జగన్ చేసే కుట్రలన్నీ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. సీఎం జగన్ ప్రజలపై అడ్డగోలుగా పన్నులు విధిస్తున్నారని.. చివరికి పీల్చే గాలిపై కూడా ట్యాక్స్ వేస్తాడని ఎద్దేవా చేశారు. ఉన్న సంస్థలను విధ్వంసం చేసి యువతను గంజాయికి బానిసను చేశారన్నారు. ఇలాంటివి ఎన్నో చూశామని, ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని చాలకృష్ణ స్పష్టం చేశారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడతారని ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల్లో పరాజయం తప్పదన్న భయంతోనే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. జగన్ 16 నెలలు జైలులో ఉండి వచ్చారని, చంద్రబాబును 16 రోజులైనా జైలులో పెట్టాలని కుట్రపన్నారని చెప్పారు.

# పెదకాపులో విలన్ రోల్‌లో శ్రీకాంత్ అడ్డాల




పెదకాపు-1 ట్రైలర్ సంచలనం రేపింది. కుల రాజకీయాలతో అణచివేతకు గురవుతున్న ఓ గ్రామంలో వెనుకబడిన కులానికి చెందిన ఓ కుర్రాడు వాళ్లకు ఎదురితిరిగి చేసిన పోరాటం ఎక్కడి వరకు తీసుకెళ్లిందనే కాన్సెప్ట్‌ను ట్రైలర్‌లో వివరించారు. ఒక్క ట్రైలర్‌తోనే సినిమాపై హైప్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఇక ఈ ట్రైలర్‌లో మరో షాకింగ్ విషయమేంటంటే దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఓ కీలకపాత్రలో కనిపించడం.ఆయన నోటి వెంట వచ్చిన డైలాగ్స్ బట్టి చూస్తే ఈ సినిమాలో ఈ పాత్ర కీలకం కాబోతుందని ఇట్టే అర్థమయిపోయింది. నిజానికి అడ్డాల తను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసినప్పుడే కొన్ని సినిమాల్లో అలా కెమెరా ముందు కనిపించి వెళ్లాపోయాడు. ఇక ఇప్పుడు ఏకంగా కీ రోల్ ప్లే చేయడమంటే విశేషమనే చెప్పాలి. ఇప్పటికే ఎంతో మంది దర్శకులు నటులుగా మారారు. కాశీ విశ్వనాథ్, దాసరి నారాయణ రావు ఈ మధ్య తరుణ్ భాస్కర్, సముద్ర ఖని ఇలా వీళ్లందరు ఫుల్ టైమ్ నటులుగా కూడా రాణించారు. ఇప్పుడదే బాటలో అడ్డాల కూడా అడుగులేశాడు. ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో తను నటుడిగా మారడానికి కారణాన్ని కూడా అడ్డాల వెల్లడించాడు. ముందుగా ఆ క్యారెక్టర్‌కు మలయాళ నటుడు, రోమంచమ్ ఫేమ్ శౌబిన్ షహీర్‌ను అనుకున్నామని. తను కూడా ఆ రోల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని అడ్డాల వెల్లడించాడు. అయితే ఏమైందో తెలీదు కానీ అతను షూటింగ్‌కు రాలేదట, దాంతో అప్పటికప్పుడు మరో ఆర్టిస్టును వెతికే క్రమంలో తన అసోసియేట్ కిషోర్ ఆ క్యారెక్టర్‌ను తననే చేయమని ఒప్పించడంతో నటుడిగా అవతారమెత్తాల్సి వచ్చుయిందని అడ్డాల చెప్పుకొచ్చాడు. సగటు విలన్‌కు ఉండాల్సిన అన్ని లక్షణాలు శ్రీకాంత్‌లో పుష్కలంగా కనిపించాయి. ఇక భవిష్యత్తులో పలు డైరెక్టర్‌ల మాదిరిగానే శ్రీకాంత్ కూడా నటుడిగా బిజీ అవుతాడో చూడాలి మరి. పెద్దకాపు-1 సినిమాతో నిర్మాత మిర్యాల రవిందర్ రెడ్డి మేనల్లుడు హీరోగా పరిచయమవుతున్నాడు.

## పుష్ప-2 విడుదలతో అజయ్ సినిమా వాయిదా




అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వస్తున్న 'పుష్ప 2' విడుదల తేదీని ఆగస్టు 15 గా అధికారికంగా ప్రకటించి, పోస్టర్ కూడా విడుదల చేశారు. అయితే ముందుగా మార్చ్ 22న విడుదల అనుకున్నట్టు సమాచారం. కానీ ఆ సమయానికి సినిమా పూర్తవకపోవచ్చు అని, అందువల్ల హడావిడిగా విడుదల చెయ్యడం ఎందుకని వచ్చే సంవత్సరం ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్టుగా ప్రకటించారు.అయితే అల్లు అర్జున్, సుకుమార్ ఈ తేదీ ప్రకటించగానే బాలీవుడ్ లో అజయ్ దేవగన్ కొంచెం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అజయ్ దేవగన్, రోహిత్ శెట్టి కాంబినేషన్ లో వస్తున్న 'సింగం అగైన్' సినిమా ఆగస్టు 15న విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేసుకున్నారు. అయితే ఇప్పుడు 'పుష్ప 2' అదే తేదీకి ప్రకటించటంతో, అజయ్ దేవగన్ సినిమా ఇప్పుడు ఇంకో కొత్త తేదీకి వాయిదా వేసుకుంటున్నారు.అజయ్ దేవగన్, రోహిత్ శెట్టి సినిమాకి స్పెషల్ గా ఎక్కువ సెలవు రోజులుండే వీకెండ్ అవసరం లేదని, వాళ్ళది ఒక బ్రాండ్ అని, ఎప్పుడైనా విడుదల చేసుకోవచ్చు అని, కానీ 'పుష్ప 2' లాంటి సినిమాకి సెలవు రోజులు అవసరమని, అందుకే వాళ్ళ వ్యాపారం పోకుండా, అజయ్ దేవగన్ తన సినిమా 'సింగం అగైన్' వాయిదా వేసుకోనున్నట్టుగా బాలీవుడ్ మీడియా కథనాలు రాసింది.

## రూల్స్ రంజన్ మరోమారు వాయిదా




ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో వస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్' మరోమారు విడుదల వాయిదా పడింది.ఇందులో కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తుండగా, రత్నంకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అమ్రిష్ గణెళిష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా లోంచి 'సమ్మోహనుడా...' అనే పాట ఇప్పటికే చాలా వైరల్ అయింది, చాలామంది ఈ పాటని రీల్స్ కూడా చేసి అభినయిస్తున్నారు. ఈ సినిమా ముందుగా అనుకున్న ప్రకారం ఈనెల 28న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు చిత్ర నిర్వాహకులు కొత్త తేదీని ప్రకటించారు. ఈ సినిమా ట్రైలర్ కూడా ఈమధ్యనే విడుదలైంది, ఇది ఒక వినోదంతో కూడిన సినిమాగా వస్తోందని అర్థం అయింది. ఇప్పుడు కొత్త తేదీ ప్రకారం ఈ చిత్రం ను అక్టోబర్ 6న థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా నిర్మాతలు తెలిపారు . ఈ మేరకు ఒక ప్రచార చిత్రాన్ని కూడా విడుదల చేసింది చిత్ర బృందం.ఈ నెల 28న రామ్ పోతినేని 'స్కంద' ÷ఖజీనిటజీ విడుదలవుతోంది, అలాగే శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వస్తున్న 'పెదకాపు 1 కూడా ఈనెల 29న వస్తోంది. రాఘవ లారెన్స్ , కంగనా రనౌత్ లు నటిస్తున్న పి వాసు దర్శకత్వంలో వస్తున్న 'చంద్రముఖి 2' కూడా 28నే విడుదలవుతోంది. ఇంకో రెండు చిన్న సినిమాలు కూడా వున్నాయి, ఇలా చాలా సినిమాలు ఉండటంతో 'రూల్స్ రంజాన్' నిర్వాహకులు అక్టోబర్ 6 సరైన తేదీగా నిర్ణయించుకొని అప్పుడు విడుదల చేస్తున్నారని తెలిసింది.

# ప్రభాస్ స్పిరిట్‌పై అభిమానుల ఆశలు




బాహుబలి-2 హిట్ తర్వాత ఏ మాత్రం గ్యాప్ తీసుకోకుండా ఒకేసారి మూడు, నాలుగు సినిమాలు చేసినా ప్రభాస్‌కు ఎక్కడా హిట్ దొరకలేదు. ఇక రాధేశ్యామ్ సినిమా ప్రభాస్ కెరీర్‌లో అత్యధిక నష్టాలు తెచ్చిపెట్టిన సినిమాగా వరస్ట్ రికార్డు క్రియేట్ చేసింది. ఇక ఎన్నో వాయిదాల తర్వాత ఈ ఏడాది రిలీజైన ఆదిపురుష్ సినిమాకు ట్రోల్స్‌లో ఎన్ని రకాలుంటాయో అన్ని వాడేవారు నెటిజన్లు. రామాయణం కథను కించపరిచాడని కామెంట్స్ చేశారు. ఇక ప్రస్తుతం ప్రభాస్ ఆశలన్నీ సలార్ పైనే ఉన్నాయి. బాహుబలి తర్వాత ప్రభాస్‌కు ఆ రేంజ్ హిట్టు సలారే తెచ్చిపెడుతుందని అందరూ ధీమాగా ఉన్నారు. అయితే అనూహ్యంగా సలార్ కూడా పోస్ట్ పోన్ అయింది. ఇప్పటివరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌పై క్లారిటీ లేదు. దీనితో పాటుగా ప్రభాస్.. కల్కి, మారుతితో హార్రర్ సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. కాగా ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సగటు ఆడియెన్ సైతం అమితాసక్తితో చూస్తున్న ప్రాజెక్ట్ స్పిరిట్. సందీప్ రెడ్డి దర్శకత్వం వహించబోతున్న ఈ సినిమాపై జనాల్లో మాములు అంచనాల్లేవు. పైగా ఈ సినిమాలో ప్రభాస్ తొలిసారి పోలీస్ గెటప్ వేయనున్నాడు. మాములుగానే సందీప్ రెడ్డి తన సినిమాల్లో హీరోల క్యారెక్టర్‌ను యాంగర్ టోన్‌లో రాసుకుంటుంటాడు. అంటే వీళ్లకు కోపం ముక్కుమీదే ఉంటుంది. అలాంటిది పోలిసు పాత్రలో ఇంకేంత యాంగర్‌గా చూపించబోతున్నాడో అని అప్పుడు డార్లింగ్ ఫ్యాన్స్ ఊహల్లోకి తేలిపోతున్నారు. ప్రస్తుతం సందీప్‌తో యానిమల్ సినిమా చేస్తున్నాడు. డిసెంబర్ 1న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై నార్త్ సహా సౌత్ ఆడియెన్స్‌లో కూడా మంచి హైపే నెలకొంది. ఇక ఈ సినిమా పూర్తవ్వగానే సందీప్ రెడ్డి స్పిరిట్ ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేయబోతున్నాడట. ఇక ఈ సినిమా షూటింగ్‌ను వచ్చే ఏడాది జూన్ నుంచి ప్రారంభించబోతున్నట్లు చిత్ర నిర్మాత భూషణ్ కుమార్ వెల్లడించాడు. ఈ వార్తతో ప్రభాస్ ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు.

## మహేశ్‌కు హిట్ అందిస్తానంటున్న సూర్య



సూపర్ స్టార్ మహేష్ కు హిట్టు బాకీ ఉన్నానని తమిళ దర్శకుడు, నటుడు ఎస్.జె సూర్య అన్నారు. విశాల్ హీరోగా ఆధిక్ డైరెక్షన్ లో తెరకెక్కిన మార్క్ ఆంటోని సినిమాలో ఎస్.జె సూర్య నటించారు. సినిమాలో విశాల్ కు ఈక్వల్ గా ఆయన పాత్ర ఉంటుందని తెలుస్తుంది. ఈ సినిమాను తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. తెలుగు ప్రమోషన్స్ లో భాగంగా ఏర్పాటు చేసిన ఈవెంట్ లో ఎస్.జె సూర్య స్పీచ్ తెలుగు ఆడియన్స్ ను అలరించింది. తమిళంలో అజిత్, విజయ్ లాంటి స్టార్స్ కు హిట్ ఇచ్చానని ఇక్కడ పవన్ తో ఖుషి చేశానని మహేష్ తో నాని చేశా కానీ అది ఆశించిన విజయాన్ని అందుకోలేదు. మహేష్ కు హిట్ బాకీ ఉన్నానని అన్నారు ఎస్.జె సూర్య. 2004 లో మహేష్ హీరోగా ఎస్.జె సూర్య డైరెక్షన్ లో నాని సినిమా వచ్చింది. ఆ సినిమా ప్రయోగాత్మకంగా వచ్చినా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. మహేష్ సోదరి మంజుల ఆ మూవీ నిర్మించారు. ఆ సినిమా తర్వాత మహేష్ నటించిన స్పైడర్ సినిమాలో ఎస్.జె సూర్య విలన్ గా నటించారు. అయితే తెలుగులో మళ్లీ డైరెక్షన్ చేస్తే మహేష్ తో సినిమా చేస్తానని ఆయనకు హిట్ ఇవ్వాలని ఉందని అన్నారు సూర్య. అయితే మహేష్ కి హిట్ ఇస్తానని ఎస్.జె సూర్య కామెంట్స్ తో సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఖుషిగా ఉన్నారు. మహేష్ తో సినిమా చేయాలని సూర్యకి ఉన్నా అది ఇప్పుడప్పుడే కుదిరే పని కాదని చెప్పొచ్చు. ఆల్రెడీ గుంటూరు కారం తర్వాత రాజమౌళి సినిమా ఫిక్స్ చేసుకున్న మహేష్ ఆ సినిమా కోసం ఎలా లేదన్నా రెండు మూడేళ్లు రాసిచ్చేయాల్సిందే.

## కేఎల్ రాహుల్ సెంచరీపై అతియా ఎమోషనల్



ఆసియా కప్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరిగన మ్యాచ్‌లో టీమిండియా స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ కదం తొక్కాడు. సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. వరల్డ్ కప్ సమీపిస్తున్న నేపథ్యంలో కే ఎల్ రాహుల్‌కు ఈ సెంచరీ ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే వరుసగా గాయాలు, ఫామ్‌లేవి ంతో గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉంటున్నాడు రాహుల్. టీమ్‌లో అతని ప్లేస్ కూడా ప్రశ్నార్థకమైంది. రాహుల్‌ను ఎందుకు జట్టులోకి తీసుకుంటున్నారు? అంటూ కొందరు మాజీ క్రికెటర్లు సైతం రాహుల్‌పై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో పాక్‌తో బరిలోకి దిగిన రాహుల్ సెంచరీతో అదరగొట్టాడు. విరాట్ కోహ్లీతో కలిసి రికార్డు భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ పెర్ఫామెన్స్‌తో వరల్డ్‌కప్‌లో చోటు ఫైనల్ ఎలెవన్‌లో చోటు కూడా ఖాయం చేసుకున్నాడు. ఈ క్రమంలో రాహుల్ ఆటతీరుపై అతని సతీమణి నటి అతియాశెట్టి ఎమోషనల్ అయ్యింది. రాహుల్ చేసిన 106 బంతుల్లో 111 రన్స్ స్కోరు కార్డును ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన అతియా ఒక భావోద్వేగమైన నోట్ రాసుకొచ్చింది. 'ఎప్పుడో ఒకప్పుడు చీకటి రాత్రులకు తప్పకుండా ముగింపు ఉంటుంది. అలాగే సూర్యోదయం కూడా తప్పక ఉంటుంది. నీవే నాకు సర్వస్వం. ఐ లవ్ యూ' అంటూ తన భర్తపై ప్రేమను కురిపించింది అతియా. ఈ పోస్టులోనే రాహుల్ సెంచరీ కొట్టిన బంతి వీడియోను షేర్ చేసింది. అలాగే సెంచరీ తర్వాత ఆకాశంలోకి చూస్తూ రాహుల్ దేవుడికి మొక్కుతున్న ఫొటోలను కూడా పంచుకుంది. దీంతో ప్రస్తుతం అతియా పోస్టు సోషల్ మీడియాలో వైరలవుతోంది. పలువురు సినీ, క్రికెట్ సెలబ్రిటీలు దీనిపై స్పందిస్తున్నారు. సీనియర్ హీరో అనిల్ కపూర్, హీరోయిన్ వాణి కపూర్, యంగ్ హీరో టైగర్ ష్రాఫ్ క్లాప్, లవ్, హార్ట్ ఎమోజీలతో రాహుల్‌ను అభినందించారు. ఇక డ్రీమ్ గర్ల్ 2 హీరో ఆయుష్మాన్ ఖురానా 'వాట్ ఏ కమ్‌బ్యాక్' అని అతియా పోస్టుకు కామెంట్ పెట్టాడు. ప్రముఖ బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి కూతురిగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింద అతియాశెట్టి. హీరో తో ఎంట్రీ ఇచ్చిన ఆమె ముబారకన్, నవాబ్ జాదే, మోతీచూర్ చక్నాచూర్ తదితర లతో హిందీ ఆడియెన్స్‌కు బాగా చేరువైంది. ఇదే క్రమంలో క్రికెటర్ రాహుల్‌తో ప్రేమలో పడింది. ఇరు పెద్దలు వీరి ప్రేమకు అంగీకారం తెలపడంతో ఈ ఏడాది జనవరి 23న వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లికి ముందు నుంచే లకు దూరంగా ఉన్న అతియా మళ్లీ నటించేందుకు రెడీ అవుతోంది. ఫుట్‌బాల్ క్రీడాకారుడు అఫ్షాన్ ఆషిక్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతోన్న 'హోప్ సోలో'లో ఆమె కీలక పాత్ర పోషిస్తోంది.

## ఓటమి బాధలో పాకిస్తాన్‌కు భారీ షాక్..

ఆసియా కప్ 2023 సూపర్ 4లో భాగంగా టీమిండియాతో జరిగిన మ్యాచ్‌లో 228 పరుగుల తేడాతో ఓడి.. బాధలో ఉన్న పాకిస్తాన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయి.పాక్ స్టార్ పేసర్లు హ్యారీస్ రవూఫ్, నసీం షాలు గాయం కారణంగా ఆసియా కప్ టోర్నీ మొత్తానికి దూరమైనట్లు సమాచారం తెలుస్తోంది. సోమవారం భారత్‌తో మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తుండగా.. వీరిద్దరూ గాయపడ్డారు. ముందుగా రవూఫ్.. ఆపై షా గాయపడ్డాడు. ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన హ్యారీస్ రవూఫ్.. రిజర్వ్ డే రోజు మైదానంలో అడుగుపెట్టలేదు. ఇక నసీం షా సోమవారం గాయపడ్డాడు. వీరిద్దరికి బ్యాకప్‌గా యువ పేసర్లు షానవాజ్ దహానీ, జమాన్ ఖాన్‌లకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీసుకుంది. వీరు నేడు పాక్ జట్టుతో కలవనున్నారు. ఇక పాకిస్తాన్ తమ తదుపరి మ్యాచ్‌లో సెప్టెంబర్ 14న శ్రీలంకతో తలపడనుంది. సూపర్ 4లో రెండు మ్యాచులు ఆడిన పాక్.. ఓ దాంట్లో విజయం సాధించి 2 పాయింట్స్ ఖాతాలో వేసుకుంది. 'హారీస్ రవూఫ్, నసీం షాలను మెడికల్ ప్యానెల్ పరిశీలిస్తోంది. వారి గాయాలు తీవ్రమైనవి కావు. ప్రపంచకప్ 2023ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తగా వారిని ఆడించి రిస్క్ చేయదలుచుకోలేదు. షానవాజ్ దహానీ, జమాన్ ఖాన్‌లకు సిద్ధంగా ఉండమని చెప్పాము. ఒక వేళ వీరిద్దరిని భర్తీ చేయాలని అనుకుంటే.. ఏసీసీ అనుమతి తీసుకుంటాం' అని పీసీబీ అధికారి ఒకరు పేర్కొన్నారు. టీమిండియా మ్యాచులో రవూఫ్ 5 ఓవర్లు వేయగా.. షా 9.2 ఓవర్లు బౌలింగ్ చేశాడు.

# రాహుల్ అద్భుతంగా ఆడాడు : రోహిత్ శర్మ




పాకిస్తాన్ మ్యాచ్ ఆడుతున్నావని గాయం తర్వాత జట్టులోకి వచ్చిన కేఎల్ రాహుల్‌కు టాస్‌కు 5 నిమిషాల ముందు చెప్పాం అని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు. చాలా రోజుల తర్వాత మైదానంలోకి బరిలోకి దిగిన రాహుల్.. తన ప్రదర్శనతో అకట్టుకున్నాడన్నాడు. మైదాన సిబ్బంది వల్లే పాకిస్థాన్‌పై విజయం దక్కిందని రోహిత్ తెలిపాడు. ఆసియా కప్ 2023 సూపర్-4లో భాగంగా కొలంబో వేదికగా దయాది పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 228 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా రెండు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన అన్ని విభాగాల్లో ఆకట్టుకుంది. మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ%ూ% 'క్రీజులో ఎక్కువ సేపు గడపాలని ముందే అనుకున్నాం. టైమ్ తీసుకుని చెలరేగాం. చాలా మంది ఆటగాళ్లు ఇలా చేయరు. ఈ మ్యాచ్ జరగడానికి ప్రధాన కారణం గ్రౌండ్స్‌మెన్. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. కవర్లు కప్పుతూ.. ఆపై తీయడం ఎంత కష్టమో నాకు బాగా తెలుసు. రెండు రోజుల పాటు కొలొంబో మైదాన సిబ్బంది బాగా కష్టపడ్డారు. మా జట్టు తరపున వారందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గ్రౌండ్స్‌మెన్ కష్టం వల్లే మాకు ఈ విజయం దక్కింది' అని అన్నాడు. 'మా బ్యాటింగ్ విభాగం చెలరేగింది. ఓపెనర్లు అద్భుతమైన ఆరంభాన్ని ఇస్తే.. అనుభవం ఉన్న విరాట్ కోహ్లీ, లోకేష్ రాహుల్ భారీ ఇన్నింగ్స్ ఆడారు. మేము ప్రారంభించినప్పుడు వికెట్ చాలా బాగుంది.. కానీ వర్షం పడింది. వర్షం పడుతుంది కాబట్టి రన్ రేట్ మెయింటైన్ చేసాం. జస్ప్రీత్ బుమ్రా బాగా బౌలింగ్ చేశాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేశాడు. గత 8-10 నెలలుగా బుమ్రా తీవ్రంగా కష్టపడ్డాడు. 27 ఏళ్ల బుమ్రా తరుచూ జట్టుకు దూరమవ్వడం మంచిది కాదు. ఈ మ్యాచ్‌లో ఎలా బ్యాటింగ్ చేయాలనుకున్నామో అలానే చేశాం. ముఖ్యంగా కోహ్లీ అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. రాహుల్ తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. టాస్‌కు 5 నిమిషాల ముందు మ్యాచ్ ఆడుతున్నావ్ అని చెప్పాము. అలా జట్టులోకి వచ్చి ఇలా సెంచరీతో చెలరేగడం అద్భుతం' అని రోహిత్ శర్మ ప్రశంసించాడు.

## కోహ్లీపై మరోసారి అక్కసు వెళ్లగక్కిన గంభీర్




ఆసియా కప్ సూపర్-4 మ్యాచ్‌లో భాగంగా సోమవారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ లో ఘన విజయం సాధించింది టీమ్ ఇండియా. తద్వారా ఫైనల్ రేసులో నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ సెంచరీల ఆధారంగా 356 పరుగులు చేసింది.ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్థాన్ భారత్ బౌలర్ల ధాటికి కేవలం 128 పరుగులకే ఆలౌటైంది. టీమిండియా తరుపున 8 ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్ యాదవ్ 25 పరుగులు మాత్రమే ఇచ్చి 5 ముఖ్యమైన వికెట్లు నేలకూల్చాడు. అయితే పాకిస్థాన్‌పై సెంచరీతో చెలరేగిన కింగ్ కోహ్లి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీనికి కోహ్లీ కూడా అర్హుడే. కాగా గత కొన్ని రోజులుగా కోహ్లీపై విమర్శలు చేస్తూ వార్తల్లో నిలుస్తోన్న గంభీర్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశాడు. కోహ్లీకి బదులు 5 వికెట్లతో పాక్ నడ్డీ విరిచిన కుల్దీప్ యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వాలని కామెంట్స్ చేశాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడిన గంభీర్ 'పాక్‌తో మ్యాచ్‌లో ఏ ఆటగాడు అద్భుతంగా రాణించాడు' అని గౌతమ్ గంభీర్‌ను అడిగారు. దీనిపై స్పందించిన గంభీర్ కోహ్లీకి బదులుగా కుల్దీప్ యాదవ్ పేరు చెప్పాడు. ' పాకిస్థాన్‌పై కుల్దీప్ తొలిసారి ఐదు వికెట్లు తీశాడు. అలాగే ఆరంభంలోనే పాక్ బ్యాటింగ్ విభాగాన్ని కకావికల చేశాడు. తిరిగి కోలుకునే అవకాశం పాక్‌కు ఇవ్వలేదు. అలాగే స్పిన్‌ను ధీటుగా ఆడే పాక్ బ్యాటర్లను కుల్దీప్ ఉచ్చులో పడేశాడు. కాబట్టి అతడిని ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపిక చేస్తాను' అని గంభీర్ చెప్పుకొచ్చాడు. 'విరాట్, రాహుల్ సెంచరీలు చేసిన సంగతి నాకు తెలుసు. రోహిత్, శుభ్‌మన్ గిల్ కూడా అర్ధశతకాలు సాధించారు. కానీ ఫాస్ట్ బౌలర్లకు అనుకూలమైన వికెట్‌పై కేవలం 8 ఓవర్లలో ఐదు వికెట్లు తీయడం, ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను పాక్ బ్యాటర్లకు కుల్దీప్ కళ్లెం వేశాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌పై కుల్దీప్ ఇలాగే రాణించి ఉంటే.. అది నాకు ప్రత్యేకంగా అనిపించేది కాదు. ఎందుకంటే వారు స్పిన్ బౌలింగ్‌ను బాగా ఆడరని నాకు తెలుసు. కాబట్టి పాకిస్థాన్‌పై అద్భుత ప్రదర్శన చేసిన కుల్దీప్ నా అభిప్రాయం ప్రకారం మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్. ఇక మ్యాచ్ అనంతరం కుల్దీప్ మాట్లాడుతూ.. పెద్ద జట్టుపై 5 వికెట్లు పడగొట్టినా అది ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నాడు. నేను క్రికెట్ ఆడటం మానేసిన తర్వాత, పాకిస్థాన్‌పై 5 వికెట్లు తీయడం నాకు ఎప్పుడూ గుర్తుండే ఉంటుంది. 'ఇది చాలా పెద్ద విషయం ఎందుకంటే మీరు బాగా ఆడే జట్లపై, ముఖ్యంగా మంచి స్పిన్ బౌలర్లను ఆడే జట్లపై మీరు బాగా రాణిస్తే, అది మిమ్మల్ని చాలా ప్రేరేపిస్తుంది' అని కుల్దీప్ తెలిపాడు.

## నేను చాలా అలసిపోయాను.. ప్లీజ్ ఎక్కువ ప్రశ్నలు అడగకండి:

ఆసియా కప్ 2023 సూపర్-4 మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 228 పరుగుల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్, ఆపై బౌలింగ్‌లో రాణించి దయాది పాకిస్తాన్‌కు భారత్ పవర్ ఎంటో చూపించింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీతో చెలరేగాడు. 94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 122 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీకే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లీ మాట్లాడుతూ.. తాను చాలా అలసిపోయానని, ఇంటర్వ్యూ ఎక్కువగా ఉండేలా చూడండి అని మీడియాను కోరాడు. 'ఇంటర్వ్యూ చిన్నదిగా ఉండేలా చూడండి. ఎందుకంటే నేను చాలా అలసిపోయాను. నేను జట్టుకు సహాయపడేందుకు ఎప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉంటాను. ఈ రోజు కేఎల్ రాహుల్ మంచి ఆరంభం ఇచ్చాడు. నా పని కేవలం స్ట్రైక్ రొటేట్ చేయడమే. సులభంగా పరుగులు రాబట్టడం సంతోషంగా ఉంది. నేను కొట్టిన రివర్స్ ర్యాంప్ బౌండరీపై నాకు గౌరవం ఉంది. ఎందుకంటే సెంచరీ తర్వాత ఆ షాట్ ఆడాను' అని అన్నాడు. 'కేఎల్ రాహుల్ తో నా భాగస్వామ్యం చాలా గొప్పది. ఇది టీమిండియాకు మంచి సంకేతం. రాహుల్ వన్డే క్రికెట్‌లో గొప్పగా పునరాగమనం చేయడం ఎంతో ఆనందం కలిగించే విషయం. రేపు మధ్యాహ్నం 3 గంటలకు శ్రీలంకతో మ్యాచ్ ఉంది. అదృష్టవశాత్తు మేం టెస్టు ప్లేయర్లం. నేను 100కు పైగా టెస్టులు ఆడాను. కాబట్టి మరుసటి రోజు తిరిగి వచ్చి ఎలా ఆడాలో తెలుసు. నవంబర్‌లో నాకు 35 ఏళ్లు వస్తాయి. కాబట్టి నేను కాస్త జాగ్రత్తలు తీసుకోవాలి (నవ్వుతూ). గ్రౌండ్స్‌మెన్‌లకు పెద్ద కృతజ్ఞతలు. వర్షం పడినా కూడా వారు మైదానాన్ని బాగా సిద్ధం చేశారు' అని విరాట్ కోహ్లీ తెలిపాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com